వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 24, మార్చి, 2023 16 పేజీలు

## దీక్షాదక్షతకు ప్రతీక రంజాన్ మాసం

పవిత్రతే పరమపద సోపానంగా ముస్లిం సోదరులు భావించే మాసం

పసిపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరి హృదయాల్లో పవిత్ర భావనని నింపే మాసం



16లో..

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం



ఎకరాకు రూ.10వేల సాయం

కౌలు రైతులనూ ఆదుకుంటాం

భాదిత రైతులకు సిఎం భరోసా

నర్సంపేట/దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త

అకాల వర్షాలతతో పంటలను నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరిత్యాల సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. వడగండ్ల వానతో ధ్వంసమైన పంటలను పరిశీలించేందుకు గాను ముఖ్యమంత్రి గురువారం నర్సంపేట డివిజన్‌లో పర్యటించారు. షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి కేసిఆర్ దుగ్గొండి మండలంలోని అడవిరంగాపురం గ్రామానికి మధ్యాహ్నం 1 గంటలకు చేరుకోవాల్సి ఉండగా హెలిక్యాప్టర్ ద్వారా రెండున్నరగంటల ప్రాంతంలో అడవిరంగాపురం గ్రామానికి చేరుకున్నారు.

2 లో..

## ముఖ్యమంత్రి పర్యటనలో మంత్రులకు చేదు అనుభవం

మా పంటలను ఎందుకు పరిశీలించలేదని మంత్రి దయాకర్‌రావును నిలదీసిన రైతు

వివరాలు 16లో



## జిల్లా ట్రెజరీలో వేతనాలు గోల్‌మాల్?



2 లో..

- పెండింగ్ వేతన బకాయిలను చెల్లించని వైనం
- ఉపాధ్యాయుల సంఘాలు.. ఆందోళన చేసినా ఫలితం లేదు
- వీధిన పడిన ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు
- ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా బకాయిలు నిలిపివేత
- జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట ఆందోళన

తాడ్వాయి, ప్రభాతవార్త :

జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగ వేతనాలు గోల్‌మాల్ హేనా... అని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఏడాది కాలంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయ సంఘాలకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ట్రెజరీ అధికారులు చెల్లించడం లేదన్నారు.

## మల్టీ పర్పస్ హెల్త్ వర్క్స్ శిక్షణ



16లో..

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి సంస్థ మడికొండ గురువారం రోజున మహిళా శిశు వికాస కేంద్రం, మడికొండలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధ్యక్షతన

## మానుకోట గులాబీలో మూడుముక్కలు!

వివరాలు 2 లో..

- మాకు అంటే మాకే అంటున్న నేతలు
- కేసీఆర్ చల్లని చూపు ఎవరివైపో
- ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది గులాబిలో గుబులు
- ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి మద్దతు ఎవరికో



మహబూబాబాద్, మార్చి23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహబూబాబాద్ నియోజకవర్గ గులాబి పార్టీలో మూడుముక్కలాట మొదలైంది. పైకి మాత్రం తమకంటే తమకే అని వారి అనుచరులు చెపుతునప్పటికీ అభ్యర్థుల్లో మాత్రం ఆందోళన కనబడుతూనే ఉంది.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం



(మొదటి పేజీ తరువాయి..)

అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో రహదారి గుండా రంగాపురం గ్రామ శివారులో భూంపెల్లి రజినీకర్‌రెడ్డికి చెందిన మొక్కజొన్న, వరి పంటలతో పాటు మరికొంత మంది రైతులకు చెందిన కూరగాయల పంటలను పరిశీలించారు. ఆయన స్వయంగా రైతులతో మాట్లాడుతూ నేను రైతు బిడ్డనే కాబట్టి రైతు కష్టాన్ని స్వయంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడి దాక వచ్చాననన్నారు. అనంతరం ఆయన హెలిప్యాడ్ వద్దకు పోయి అక్కడ ఏర్పాటు చేసిన నష్టపోయిన పంటల ఫోటో ఎగ్జిబీట్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎవరు అధైర్య పడోద్దని నష్టపోయిన ప్రతి ఎకరా చొప్పున రూపాయలు పదివేలు నష్టపరిహారం అందించేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేస్తానని భరోసా ఇచ్చారు. దీంతో రైతులు కేసిఆర్ ప్రకటనకు స్పందించి ఆనందం వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే పెద్దిని మెచ్చుకున్న కేసిఆర్....

ప్రజా సంక్షేమం కోసం నిత్యం పాటుపడుతూ అభివృద్ధే ద్యేయంగా పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్న పెద్దిని ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ ప్రాంత రైతుల మొకాలలో వెలుగు చూడాలనే లక్ష్యంతో పాఖాల సరస్సుకు నీటిని తరళించేందుకు ప్రాజెక్టును మంజూరి చేయాలనే తనతో కొట్లాడి సాధించుకున్నాడని అందుకోసం రూ.320 కోట్లతో పాఖాలకు జలాలను తరళించే కార్యక్రమాన్ని విజయవంతం చేసుకొని ఈ ప్రాంతంలో రెండు పంటలు పండేందుకు కృషి చేశాడని అభినందించారు. ఏదేమైనప్పటికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గత సంవత్సరం కురిసిన వడగండ్ల వానకు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మంత్రులను తీసుకొచ్చి పంటలను పరిశీలించి మొత్తానికి నష్టపరిహారాన్ని అందించారు. మరల వడగండ్ల వానతో భారీగా నష్టం జరగడంతో స్వయంగా ముఖ్యమంత్రికి పంటలను చూపించాలని పట్టుబట్టి తన నియోజకవర్గానికి ముఖ్యమంత్రిని తీసుకురావడంలో సఫలీకృతుడయ్యాడన్నారు. ఏదేమైనప్పటికి రైతులను ఆదుకోవడానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన కృషి హర్షనీయమని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు పర్సనల్ సెక్రటరి స్మితసబర్వాల్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, ఆరూరి రమేష్, మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, జడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, స్థానిక కలెక్టర్ ప్రవీణ్య తదితరులు ఉన్నారు.

### భారీ పోలీసు బందోబస్తు....

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. వరంగల్ సీపీ రంగనాథ్ ఆదేశాల మేరకు స్థానిక ఏసిపి సంపత్‌రావు, నేతృత్వంలో ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అవుతుందనే సంకేతాలు అందిన వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. ఎలిప్యాడ్ నిర్మాణం, మొదలుకొని ముఖ్యమంత్రి పోయేంత వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడంలో ఏసిపి సంపత్‌రావు తనదైన శైలిలో విశేష కృషి చేశాడు. సుమారు 650మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు. వరంగల్ కమీషనరేట్ పరిధిలోని ఇద్దరు డీసీపీలు, 8మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు ఫారెస్టు శాఖ, అగ్నిమాపక సిబ్బంది సైతం బందోబస్తులో భాగస్వాములు అయ్యారు. మండలంలోని గిర్నిబావి నుండి, అడవిరంగాపురం వరకు ఐదు కిలో మీటర్ల పొడవున ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేసి పోలీసులను నియమించారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్, ఎలిప్యాడ్ వద్ద ప్రత్యేక బందోబస్తు, పంటల పరిశీలన ప్రదేశంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో పోలీస్ శాఖ ఎంతో కృషి చేసింది. సుమారు గంట సేపు ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన కొనసాగి విజయవంతంగా ముగియడంతో పోలీసులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల కృషిని ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మెచ్చుకున్నారు.





# మానుకోట గులాబీలో మూడుముక్కలు!

(మొదటి పేజీ తరువాయి..)

ఎవరి వ్యూహంలో వారు నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న బానోత్ శంకర్‌నాయక్ అభివృద్ధి పనుల్లో దూసుకెళ్తున్నారు. పార్టీ మళ్లీ తనకు అనుకూలంగా ఉందని ఆశాభావంగా ఉన్నారు. ఇది ఇలా ఉండగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత దూకుడుపెంచి పార్లమెంట్ పరిదిలోని అన్ని మండలాలను చుట్టివస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది. ఎక్కడ సమస్య ఉన్నా అక్కడ ప్రత్యేక్షమై సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నారు. ప్రజాధారణ కలిగిన నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుంది. ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో తానుకూడా పోటీలో ఉంటుందని అనుచరులు చెపుతున్నారు. కాని పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీలో సరైన అభ్యర్థి లేనందున తిరిగి ఎంపి పదవినె కట్టబెడుతారని విశ్వసనీయ సమాచారం. వీరు ఇలా ఉంటే రాష్ట్ర మంత్రివర్గంలో చోటుసంపాదించుకొని నిరంతరం ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి మద్య వారదిగా పనిచేస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్ కూడా పోటీలో ఉంటుందనే సమాచారం. తానకు అదిష్టానం ములుగు నియోజకవర్గాన్ని కట్టబెట్టే ఆలోచనలో ఉన్నట్లు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అందువలన ఆమెకు అక్కడ ఎమ్మెల్యే టికెట్ వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని తద్వారా మంత్రి ఈ మద్యకాలంలో ములుగులో ఎక్కువగా పర్యటనలు చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలా తలోకదారిలో వారి వారి ప్రయత్నాలు మాత్రం ముమ్మరంగా కొనసాగుతూనె ఉన్నాయి. ఎన్నికలకు ఇంకా తొమ్మిదినెలల సమయం ఉన్నప్పటికీ ఎవరి ప్రయత్నంలో వారు నిమగ్నమయ్యారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రెండోసారి పార్టీ టికెట్ వస్తదో రాదో అనే అనుమానాలు చాలామందిలో వ్యక్తమవ్వగా టికెట్ తెచ్చుకొని విజయం సాదించి ఒక్కసారిగా వారి ఆలోచనలను తిప్పికొట్టాడు. ప్రజలలో మంచి ఆధరణ కలిగి ఉండడంతో అదిష్టానం మళ్లీ తనవైపె చూస్తుందని ధీమాగా ఉన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేయడంలో కీలకపాత్ర పోషించాడని, అదేవిధంగా ఇనుగుర్తి మండలం ఏర్పాటు కొరకు ఆహోర్నిశలు కృషిచేశాడని ప్రజల్లో చర్చ జరుగుతుంది. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉంటూ మున్సిపాలిటి పరిధిలో సెంట్రల్‌లైటింగ్, అండర్‌బ్రిడ్జి రీ డిజైనింగ్, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, మున్సిపాలిటీ సుందరీకరణలో కీలకపాత్ర పోషించి పట్టణ ప్రజల మన్ననలు కూడా అందుకున్నారు. ఇటీవల సీఎం కె.చంద్రశేఖర్‌రావు సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన సమయంలో స్వయాన సీఎం కేసీఆర్ షాహబాస్ నాయక్‌సాబ్ అని కితాబు ఇచ్చి టికెట్ ఇచ్చినట్టు చెప్పకనెచెప్పాడు. దీంతో టికెట్ ఆశించే వారి గుండెల్లో ఒకేసారి పిడుగుపడ్డంత పనైంది. అంతేకాకుండా మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నాడు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చుతూ అటు అదిష్టానం మన్ననలు పొందుతున్నాడు. ఇది ఇలా ఉండగా నియోజకవర్గ ప్రజలు మూడోసారి శంకర్‌నాయక్ హ్యాట్రిక్ కొడుతాడని చర్చించుకుంటున్నారు. సిఎం కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామనడంతో శంకర్‌నాయక్ ఎర్రబుగ్గకారులో తిరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నియెజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కొన్నినెలలు వేచ్చిచూడాల్సిందే. ఇది ఇలా ఉండగా స్థానిక నేత అయిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు వచ్చే ఎన్నికల్లో పోటీపడే ముగ్గురు నేతలకు ఎవరికి మద్దతుపలుకుతారో అనే చర్చ జోరుగా ఊపందుకుంది. ఏది ఏమైనా గులాబిదళంలో ఈసారి గట్టిపోటీ నెలకొంటుందని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# జిల్లా ట్రెజరీలో వేతనాలు గోల్‌మాల్?

(మొదటి పేజీ తరువాయి..)

ట్రెజరీ అధికారుల నిర్లక్ష్యం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు శాపంగా మారిందని ఆరోపించారు. పెండింగ్ వేతన బకాయిలు జీపీఎఫ్, ఎయిడెడ్ కాంట్రాక్ట్ టీచర్ల వేతనాలను ఏడాది కాలంగా చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. అన్ని యాజమాన్యాల సంఘాల ప్రతినిధులు సోమవారం జిల్లా కేంద్రంలో గల ట్రెజరీ కార్యాలయానికి వెళ్తే మూసివేసి నోటీసు బోర్డు పెట్టి ఉందని తెలిపారు. వారం క్రితం వెళితే పండుగ తరువాత రమ్మన్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమానికి పలు దఫాలుగా చేపట్టినప్పటికి ఎలాంటి చలనం లేదని అన్నారు. మండల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సుతారం పాపారావు, గ్రామ కార్యదర్శి అలెం భాస్కర్, డీపీఎఫ్ అధ్యక్షులు రేగా నరేందర్ విలేకర్లతో మాట్లాడుతూ ఆరోపించారు. గడిచిన మూడు నెలలుగా ఎయిడెడ్ కాంట్రాక్ట్ టీచర్‌ల వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సప్లమెంటరీ వేతనాలు చెల్లింపకపోగా సెలవుల్లో వచ్చే జీతాలు కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీఎస్‌జీ, ఎల్ఐసీ, జీపీఎఫ్, పీఆర్సీ బకాయిలు మెడికల్ రియంబర్స్‌మెంట్, పెన్షన్ బకాయిలను కూడా చెల్లించడం లేదన్నారు. ఏడాది కాలంగా ఇదిగో .. అదిగో .. అంటూ కార్యాలయం చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగే విధంగా తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. నేడు శుక్రవారం జిల్లా ట్రెజరీ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు మిగతా ఉద్యోగ సంఘాలు కూడా ట్రెజరీ అధికారులు వాడుకుంటున్నారని విమర్శించారు. జీతభత్యాలు చెల్లించకపోవడంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. పిల్లా పాపలతో పస్తులుండాల్సి వస్తుందన్నారు. ఉద్యోగ సంఘాల కుటుంబాల పొట్టకొడితే ట్రెజరీ అధికారులకు పాపం తగులుతుందని అన్నారు.

# అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా..

### -ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల ఒదేలు

### -'వార్త' కథనానికి స్పందించిన నాయకుడు





**చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త**

మండలంలోని నవాబుపేట చలివాగు నుండి అక్రమ ఇసుక రవాణా నిత్యం కొనసాగుతుందని, అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక వ్యాఆపరం జోరుగా సాగుతుందని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల ఒదేలు మాదిగ స్పష్టం చేశారు. ఇటీవల 'వార్త' దిన పత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. నవాబుపేట కేంద్రంగా అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుందని 'ప్రభాతవార్త' కథనాన్ని వెలువరించడం అభినందనీయమన్నారు. చలివాగు నుండి అర్ధరాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా నిత్యం కొనసాగుతుందని తెలిపారు. మండంలో ఇంత జోరుగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్నప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రిలో అక్రమ ఇసుక వ్యాపారం జరుగడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అయితే వ్యాపారస్థులు అధికారులకు మాముళ్లు చెల్లిస్తున్నారని బాహటంగా చెప్పడం చర్చనీయాంశంగా మారింది. అక్రమ ఇసుక వ్యాపారం వల్ల నిత్యం ట్రాక్టర్‌ల రవాణాతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నవాబుపేట కేంద్రంగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఒదేలు మాదిగ డిమాండ్ చేస్తున్నారు.

# కమలాపురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

## ప్రారంభించి పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



మంగపేట మార్చి23, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ నాయకులు గురువారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కమలాపురంలోని ఇందిరానగర్ కాలనీలో ఎన్ఆర్ఇజీఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాయకులు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి ప్రారంభించారు.

ఈసందర్భంగా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని అందులో బాగంగానే గ్రామాలల్లో రోడ్లు, డ్రైనేజీలు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాలల్లో ఎక్కడైనా రోడ్లు సక్రమంగా లేకుంటే సంబందిత స్థానిక నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను తెలియజేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు సత్యనారాయణ చారి, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, కోశాధికారి పగడాల వెంకట్‌రెడ్డి, యూత్ కమిటీ అధ్యక్షులు యాస నాగేందర్, తుక్కాని వంశీ, కమటీ సభ్యులు ప్రసాద్, మహిళా కమిటీ అధ్యక్షురాలు తుక్కాని భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కోశిధికారి కళ్యాణి, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మీ, ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి జాడి రవి, సంయుక్త కార్యదర్శి చుక్కా రీసన్, రైతు కమిటీ సభ్యులు సాంబయ్య, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జి బీస్ సాంబయ్య, ఇందిరా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల భద్రత .. అందరి బాధ్యత..

- -మేడారం అడవుల్లో విద్యార్థులకు అవగాహన
- -నేటి విద్యార్థులే దేశానికి ఆదర్శం కావాలి
- -ప్రపంచ అడవి దినోత్సవంలో పలు సూచనలు
- -తాడ్వాయి వైల్డ్‌లైఫ్ రేంజ్ అధికారి చౌకత్ అలీ




తాడ్వాయి, ప్రభాతవార్త :

జీవకోటి మానవులకు దోహద పడే అడవుల బాధ్యత అందరు గుర్తించాలని తాడ్వాయి రేంజర్ చౌకత్ అలీ అన్నారు. మండలం లోని మేడారంలో ఇంగ్లీష్‌మీడియం హై స్కూల్ విద్యార్థినీలను మేడారం అడవికి తీసుకువెళ్ళారు. అడవిలోని పలు రకాల ఔషధ చెట్లను బాలిక లకు సూచించారు. అడవుల్లో ఈ ఔషధ చెట్లు మానవులకు, జంతువు లకు పలు రకాల వ్యాధులు వస్తే వైద్యం చేసేందుకు దోహద పడతా యన్నారు. అంతేకాకుండా నీడ కోసం నివసించుకునే ఇంటి నిర్మా ణాలకు శుభకార్యాలకు అడవిలోని చెట్లు ఉపయోగపడతాయన్నారు. అడవిలో గల రకరకాల పండ్ల చెట్లు ఏర్పాటు చేశామని, ఆ పండ్లు తినడం వల్ల అందరు ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. కానీ కొందరు స్వార్ధ పరులు అడవుల్లో తిరిగే జంతువులను వేటాడి వాటి మాంసాన్ని తింటూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అడవిలోని రకరకాల చెట్లను నరికి కలపను దొంగతనం చేసి అక్రమ రవాణాతో అడ్డదారులు తొక్కుత న్నారని, ఇది ఎన్నటికి మంచిది కాదన్నారు. కొందరు స్వర్ధ పరుల వల్ల అడవులు తరిగిపోతున్నాయని, నేటి విద్యార్థులు బాగా చదువుకుని అడవులను అవగాహను చేసుకుని దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రపంచ అడవి దినోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మేడారం ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ హై స్కూల్ బాలికలతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం సెక్షన్ అధికారి లింగయ్యానాయక్, బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది, ఇంగ్లీష్ మీడియం పీఈడీ గడ్డం లక్ష్మీనారాయణ, హెడ్‌మాస్టర్ సరోజిన, డిప్యూటీ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన సర్పంచ్‌కి సన్మానం



నెక్కొండ, మార్చి 23, ప్రభాతవార్త

మండలంఓలని టేకులకుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోతు విజయప్రతాప్‌సింగ్ కాకతీయ యూనివర్సిటీలో డాక్టరేట్ ప్రకటించిన సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ బి. పరమేష్‌నాయక్, అమీన్‌పేట ఉపసర్పంచ్ చిలుకూరి ఎల్లయ్య, టేకుమట్ల వార్డు సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ ఎం.సుజాత భీక్యనాయక్, ఎం.బాలాజీనాయక్, టీ.నరేష్‌నాయక్, వీ.బాలకృష్ణ నాయక్, బీ.లలితభద్రునాయక్, బీ. అనిత, జీ.రేణుక, టీ.వంశీ నాయక్, జమ్లునాయక్, సీహెచ్ దయాకర్, టీఆర్ఎస్ నాయకులు గై.శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలి

ఖిలావరంగల్, మార్చి23, ప్రభాతవార్త

గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని 42వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన అన్నారు. గురువారం అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు పోషకాహారం అయిన రాగులు, పెసర్లు, శనిగలు, జోన్నలు, కొర్రలు తదితర పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే గర్భిణీస్త్రీలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి, అంగన్వాడీ టీచర్లు జ్యోతిరాణి, వినిత, నజిమాఖాతున్, యశోద, హైమావతి, అనిత, ఆయా మమత, ఆశా కార్యకర్తలు లత, శారద, పాల్గొన్నారు.

## నేడు మార్ట్ ప్రారంభం

ఐనవోలు, మార్చి23, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నందనం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌సిఎస్ మార్ట్(సూపర్ మార్కెట్) నేడు ప్రారంభం కానుంది. ఈ మార్ట్‌లో నాణ్యమైన సరుకులుసరసమైన ధరకు గ్రామీణ ప్రాంత ప్రజల కు లభించనున్నాయి. కాగా రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రవీం దర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్. ఎంపీ దయాకర్ చేతుల మీదుగా మార్ట్‌ను ప్రారంభించనున్నారు.




## వైద్య సిబ్బంది సేవలపై రివ్యూ మీటింగ్



మంగపేట రూరల్, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్) ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్, జిల్లా మానిటరింగ్ సూపర్‌వైజర్ సీహెచ్ భాస్కర్ మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. పలు వైద్య ఆరోగ్య నేషనల్ ప్రోగ్రాంల (గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్‌లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు, వాక్సినేషన్, ఎన్సీడీ - బీపీ షుగర్ పేషెంట్లు, కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ)పై పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి జిల్లా సరిహద్దుల్లో ఉన్న గ్రామాలో తోగ్గూడెం, పాలయ్యగూడెం వంటి గుత్తికోయ గూడాలలో కూడా ఇమినైషేన్ ఇన్సీడీ –బీసీ మరియు షుగర్ వారికి అందిస్తున్నందుకు అంకిత భావంతో అమూల్యమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి వైద్యాధికారి డాక్టర్ కారం నిఖిల్, స్టాఫ్ నర్స్ మౌనిక, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎంలు అరుణ, సోమలక్ష్మి, సీతారావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ అవార్డుల ప్రధానం

### -ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్



గోవిందరావుపేట ప్రభాతవార్త :

నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ జాతీయ గ్రామ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈ పంచాయతీ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారం భం అవుతుందని, మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు పూర్తిస్థాయిలో ఈ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశానికి విశిష్ట అతిధులు హాజం వుతున్న నేపధ్యంలో ఎంతో సంతోషంగా సంబురంగా ఈ సమావేశాన్ని నిర్వహించుకున్నట్లు తెలిపారు.

## యూ డైస్ ప్లస్ సమాచారానికి బాధ్యత హెచ్ఎంలదే

### సెక్టోరియల్ అధికారి అర్షం రాజు

ములుగు ప్రభాతవార్త :

యూ డైస్ ప్లస్‌లో నమోదైన వివరాలకు పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని సెక్టోరియల్ అధికారి అర్షం రాజు తెలిపారు. యూ డైస్ ప్లస్ వివరాలపై విజయవాడలో జరిగిన జాతీయ శిక్షణ శిబిరానికి హాజరయ్యామని, దీనిపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించి కొత్త నమూనాలో వివరాలు సేకరించామని ఆయన పేర్కొన్నారు. తుది వివరాల సమర్పణలో తేడాలుండొద్దని, జిల్లాలోని 9 మండలాల ఎంఐఎస్ కో ఆర్డినేటర్‌లకు కంప్యూటర్ ఆపరేటర్లకు, సీఆర్పీలకు అవగాహన కల్పించి, తేడాలుంటే ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి వాస్తవ వివరాలను నమోదు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# కాటారం వార్త

## మండల పరిషత్‌లో నేడు అభినందన సభ

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సాత్వికాస్ పురస్కార్ జాతీయ అవార్డులకు ఎంపికైన వారికి నేడు మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అభినందన సభను ఏర్పాటు చేసినట్లు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 11గంటలకు అభినందన సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున సర్పంచ్‌లు, యంపిటీసీలు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మొలకెత్తని బ్యాగుల్లో స్థానిక విత్తనాలను విత్తాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**-సింగంపల్లి నర్సరీని సందర్శించిన యంపిడిఓ**

మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని సింగంపల్లి గ్రామంలో నర్సరీని గురువారం మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు సందర్శించారు. కొన్ని బ్యాగులలో విత్తనాలు మొలకెత్తక ఖాళీగా ఉన్నందున వెంటనే అట్టి బ్యాగులలో స్థానిక విత్తనాలను విత్తాలని సూచించారు. అదేవిధంగా పెద్దగా పెరిగిన మొక్కలు షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయవలసిందిగా వాచర్, పంచాయతీ కార్యదర్శికి చెప్పారు. అలాగే ఎప్పటికప్పుడూ కలుపు మొక్కలను తొలగించి ఉదయం, సాయంత్రం నీళ్ల పట్టించాలని తెలిపారు.

## సంతాప సభలో పాల్గొన్న పుట్ట మధు

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త

మండలంలోని పోతుల్వాయి గ్రామంలో ఇటీవలె మృతి చెందిన రాసమల్ల నర్సయ్య కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈపరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, నియోజకవర్గ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గాలి సడువలి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ దబ్బె స్వామి, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్రచారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దబ్బెట రాజేష్, బాలరాజు, పెండ్యాల మనోహర్, కొర్లకుంట సర్పంచ్ నవీన్, నాయకులు దుర్గారాజ్, గర్రేపల్లి రవీంద్రచారి, చకినాల రాజయ్య, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# జాతీయ స్థాయి పోటీలకు గిరిజన విద్యార్థుల ఎంపిక

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



అస్సాం రాష్ట్రం గౌహతిలో జరిగే 37వ జాతీయ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే తెలంగాణ జట్టులో గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ తెలిపారు. ఈనెల 12వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలురసబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నలిచి గోల్డ్ మెడల్ సాధించగా, ఇట్టి పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు సభ్యులైన కళశాల హ్యాండ్ బాల్ అకాడమీ విద్యార్థులు టి.జితేందర్, కె.అశోక్ తెలంగాణ జట్టు తరపున అస్సాంలో ఈనెల 27నుండి జరుగబోయే జాతీయ స్థాయి బాలుర సబ్ జూనియర్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో ఆడనున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు, బాసర వేణి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి ఎన్.ప్రభాకర్, కళశాల వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, పీడి మంతెన శ్రీనివాస్, హౌస్ మాస్టర్ కే.రాజయ్య, పిఈటీ సతీష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## రాసమల్ల నర్సయ్యకు ఘన నివాళులు

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



మండలకేంద్రంలో బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, ఎస్ఎస్‌డి ఆధ్వర్యంలో సీనియర్ అంబేద్కరిస్ట్ రాసమల్ల నర్సయ్యకు ఘనంగా నివాళులర్పించారు. మంథని ప్రాంతంలో రాసమల్ల నర్సయ్య ఎంతోమంది పేదలకు సహయం చేశారని, జఠిలమైన సమస్యను కూడా వాక్‌చాతుర్యంతో పరిష్కరించి నిజమైన పేదలకు న్యాయం చేసే వాడని అన్నారు. పెత్తందారి వ్యవస్థను ఎదుర్కోవడంలో ముందుండే వారని వ్యక్తలు తెలియపరిచారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌డి జిల్లా అధ్యక్షుడు ముద్దమల్ల భార్గవ్, బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, ఎస్ఎస్‌డి జిల్లా ఉపాధ్యక్షుడు బుర్రి శివరాజ్, బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, బిఎస్‌పి నాయకులు బీరెల్లి మహేష్, మాల మహనాడు జిల్లా నాయకులు మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య అక్కల బాపు యాదవ్, చీటూరి బాపు తదితర నాయకులు పాల్గొన్నారు.


## అక్రమ అరెస్టులు దారుణం

మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాక్షస ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నిరుద్యోగ నిరసన మహాధీక్షకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఓయూ విద్యార్థి సంఘాలు ఆహ్వానిస్తే మద్ధతుగా వెలుతున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి అన్నారు. పేపర్ లీకేజీలతో విద్యార్థులు జీవితాలు, భవిష్యత్తు నాశనం చేస్తుండడంతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం దారుణమని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయ్ అని అన్నారు. సడువలితో పాటు, ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బిసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, నాయకులు జోడ విజేందర్, యువజన నాయకులు పక్కల రాజబాబు, మహాముత్తారం మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పుట్టల వెంకటేష్‌లు ఉన్నారు.

## బస్సు సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త



మారుమూల అటవీ గ్రామాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రజలందరూ ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలను వినియోగించుకోవాలని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మహాముత్తారం మండలకేంద్రం నుండి రెడ్డిపల్లి వరకు భూపాలపల్లి ఆర్టీసీ బస్సు డిపో ఆర్టీసీ బస్సును జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి పుట్ట మధు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మారుమూల అటవీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో బస్సును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా రెడ్డిపల్లి గ్రామస్థులు జడ్పీ ఛైర్మన్‌లకు, బిఆర్ఎస్ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూర్ టిజిబి బ్యాంకు చోరికి యత్నం

**-ఆసల్యంగా వెలుగులోకి**

మల్హర్‌రావు, మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు దోపిడికి దొంగలు యత్నించి విఫలయం అయిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. బ్యాంకు అధికారులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కొయ్యూరు గ్రామంలోని కాటారం-మంథని ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు దోపిడీకి గుర్తు తెలియని దుండగులు యత్నించి విఫలం అయ్యారు. మంగళవారం బ్యాంకు ఉద్యోగులు విధులు ముగించుకొని వెళ్లిన తరువాత బుధవారం ఉగాది సెలవు దినం కావడంతో ఆగంతకులు ఆసరాగా చేసుకొని భారీ స్కెచ్‌కు పథకానికి ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం విధుల్లోకి వచ్చిన బ్యాంక్ సిబ్బందికి బ్యాంక్ తాళం పగులగొట్టి కిటికీ ద్వారా లోనికి ప్రవేశించడానికి యత్నించినట్లు గమనించి కొయ్యూరు పోలీసులకు సమాచారం అందించారు.

**-గ్యాస్ కట్టర్‌తో ప్లాన్...**

గ్యాస్ కట్టర్‌తో బ్యాంకు దోపిడికీ గుర్తు తెలియని దుండగులు పక్క ప్లాన్ చేశారు. ఇందుకు ముందుగా కొయ్యూర్ గ్రామంలోని ఓ వెల్డింగ్ షాపులో వెల్డింగ్ వస్తువులు, గ్యాస్ బండను దొంగిలించిన దొంగలు వాటితో బ్యాంకు వద్దకు చేరుకొని కిటికీలు కట్ చేసేందుకు ప్రయత్నాలు చేశారు. కానీ గ్యాస్ లీక్ కావడంతో ప్లాన్ విఫలం అయినట్లుగా తెలుస్తోంది. బ్యాంకు మేనేజర్ అవినాష్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు చేరుకున్నారు. క్లూస్ టీంతో దర్యాప్తు చేస్తున్నారు. బ్యాంకు సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ రంజిత్ రావు పేర్కొన్నారు.

# నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఇటీవల వడగండ్ల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అడీషనల్‌కు మెమెరాండాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కురిసిననటువంటి అకాల వర్షాలు వడగండ్ల వానతో జిల్లాలో పంటలు నష్టపోయి రైతాంగం తీవ్రంగా దెబ్బతిన్నది ప్రధానంగా మిర్చి మొక్కజొన్న, వరి పండ్ల తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం కలిగింది. బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నష్టపోయిన రైతులను పరామర్శించినటువంటి సందర్భంలో ఇంతవరకు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించడం లేదని నష్టపోయిన పంటల వివరాలను సేకరించి నివేదిక తయారు చేయలేదని చెప్పడం విచారమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఫసల్ బీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి విపత్కర పరిస్థితుల నుండి



రైతాంగాన్ని ఆదుకునే అవకాశాన్ని చేజేతులారా చేజార్చుకోవాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి నష్టపోయినటువంటి పంటలు వివరాలను సేకరించి సమగ్ర నివేదిక తయారు చేయకపోవడం రైతులకు మనోధైర్యాన్ని కల్పించకపోవడాన్ని బిజెపి ఖండిస్తుందన్నారు. అన్ని జిల్లాల్లో రైతు సంఘాలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది. అలాగే వెంటనే క్షేత్రస్థాయిలో రెవిన్యూ, వ్యవసాయ అధికారులతోని నష్ట వివరాలను నమోదు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని బిజెపి డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో రైతుల పక్షాన బిజెపి ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ చేపట్టావలసి వస్తుందని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, డా. పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షురాలు పుల్యాల రవీందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా నాయకులు పెద్ది మహేందర్‌రెడ్డి, పెద్ది కిషన్‌రెడ్డి, గట్టు రాజమౌళి, మనికంటి రవీందర్‌రెడ్డి, ముస్కె వెంకటేశ్వర్లు, మనికంటి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 11, 29వ డివిజన్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో మేయర్ గుండుసుధారాణి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. కార్యకర్తలకు లీడర్లకు మధ్య సఖ్యతనూ ఆత్మీయ సమ్మేళనంతో దూరమౌతాయి. కార్యక్రమంలో కొత్త పాత కార్యకర్తలను కలుపుకొని పోవాలని, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా స్థానిక నాయకులు చొరవ చూపాలని సూచించారు. ఇప్పటి వరకు 11వ డివిజన్ పరిధిలో 47 కోట్ల రూపయలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాటు చేపట్టమాని అదేవిధంగా 29వ డివిజన్‌లో 61 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ రోజు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు 20 మందికి 20లక్షల పైచిలుకు రూపాయల చెక్కులను అందించడం జరిగిందని తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనంతో కార్యకర్తల మనోభావాలు తెలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, లైబ్రేరి చైర్మన్, అజీజ్‌ఖాన్, కూడా మాజీ చైర్మన్ యాదవరెడ్డి, కార్పొరేట్ విజయ లక్ష్మిసురేందర్, సదాంత్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

రాయపర్తి, మార్చి 23, ప్రభాతవార్త

విద్యార్థులు రాభోయే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీసీఈబీ జిల్లా సెక్రటరీ గారే కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించబడుతున్న ప్రీఫైనల్-2 పరీక్షలను పర్యవేక్షించి గతంలో నిర్వహించబడిన ప్రీఫైనల్-1, ఫ్రీఫైనల్-2 జవాబు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాభోయే 10వ తరగతి పరీక్షలకు సమర్ధవంతంగా రాసి ఎలాంటి భయాందోళన చెందకుండా ఉపాధ్యాయుల సహకారం తీసుకొని చేసుకోవాలని కోరారు. అందరు విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో అత్యధిక 10/10 జీపీఏ తీసుకురావాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు కాలం విలువ తెలుసుకొని సమయం వృదా చేయకుండా పరీక్షలకు సిద్దం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు శేఖర్, సురేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## సమన్వయంతో పనిచేయండి

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :

సమన్వయంతో పనిచేయాలని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఇంటర్నల్ క్వలిటి అస్సూరెన్స్ సెల్ సంచాలకులు ఎస్. నరసింహచారి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది ఒప్పంద అధ్యాపకులు, పార్ట్‌టైం అధ్యాపకులతో న్యాక్ పీర్ టీం రాక నేపథ్యంలోనిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ పెండింగ్‌లో ఉన్న పనులను పూరినత చేయాలని, విభాగాల వారిగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌కు సిద్ధం కావాలని, 2017సంవత్సరం నుంచి 2022 సంవత్సరం మధ్య ఐదుసంవత్సరాల కాలం విభాగాల ఆఫీసుల పురోగతి, సెమినార్‌లు, విద్యార్థులు, కోర్సులు, ఉద్యోగులు, వివరాలు పొందుపరచాలని, సమయపాలన పాటించాలని, ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, విభాగాల వారిగా మరొకసారి పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌కు సిద్ధం కావాలని, న్యాక్ నిబంధనలకు అనుగుణంగా వివిధ ప్రమాణాలకు అనుగుణంగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్, అందరు టీంల పనిచేస్తే గ్రేండింగ్ చాలా బాగుంటుందని తెలిపారు. అడ్జెంక్ట్ ఫాకల్టీ, ఒప్పంద అధ్యాపకులు, పార్ట్‌టైం అధ్యాపకుల సేవలు కూడా పూర్తిగా వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో ఆచార్యగోపి కృష్ణ మోడల్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాసరావు, ఇంటర్నల్ క్వాలిటీ అస్యురెన్స్ సెల్‌సంచాలకులు ఆచార్య ఎన్. నరసింహాచారి, బోధనాసిబ్బంది, ఒప్పంద అధ్యాపకులు, పార్ట్‌టైం టీచర్లు పాల్గొన్నారు.

## దళితులను అవమానించిన సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

పర్వతగిరి, మార్చి 23, ప్రభాతవార్త

దళితులను అవమానించిన సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు బొట్ల రమేష్‌మాదిగ అన్నారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, మాదిగ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేరెల్లి గ్రామంలో దళితులను గుడిలోకి రాకుండా అవమానపరిచిన సర్పంచ్ వెంటనే భర్తరాఫ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దళితులను అవమానపరిచిన సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేయాలితో పాటు అతనిపైన ఎస్సీ, ఎస్టీ కేసును పెట్టాలని దళితులను క్షమాపణ చేప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల కుమార్, మాదిగ చిన్న పెల్లి శ్రావణ్, మాదిగ సంకినేని అనిల్‌మాదిగ, చిన్నపెల్లి అజయ్‌మాదిగ, సునీల్‌మాదిగ, సంకినేని సంతోష్, సింగరాయపు నిఖిల్, ఆబర్ల వంశీ, బాల్య, సుమన్, చిన్నపెల్లి కార్తిక్, నగిరికంటి భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పరితపించే సిపిఐ పార్టీని ప్రజలు ఆధరించి భాగస్వామ్యం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో స్వతంత్ర్య వచ్చి అనేక దశాబ్ధాలు గడుస్తున్నా దరిద్రంలో కోట్లాది మంది ఇప్పిటికీ విద్యావైద్యం కూడు నీడ ఉపాధి అందక రెండు పూటల భోజనం అందలేని స్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హనమకొండలోని బాలసముద్రంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో హసన్పర్తి మండలం పరిధిలో వంగపహాడ్ గ్రామంనకు చెందిన సుమారు వంద మంది సిపిఐలో సీనియర్ నాయకులు మోతు లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ



సభ్యులు మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో గత అనేక సంవత్సరాలుగా పేదల ఇళ్ల స్థలాలు లేక ఇండ్లు ప్రభుత్వం కల్పించక ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల సమయంలో పేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లు కట్టించి ఇస్తామని చెప్పి 9 సంవత్సరాలుగా గడుస్తున్నా వేలాది మంది సిపిఐ పార్టీ చేసే భూ పోరాటంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వసుకొని జీవిస్తున్నారు. జీవో 58 ప్రకారం ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. వెంటనే పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలతో పాటు ఐదు లక్షల రూపాయలతో డబుల్‌బెడ్‌రూమ్ కట్టించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర విభజన హామీలు కాజిపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ... ములుగులో గిరిజన యోనివర్సిటీ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను అమలు చేస్తామని హైదరాబాద్ తర్వాత పెద్ద మహానగరం వరంగల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతను ఆదుకోవాలని ఈ నెల 25 నుంచి ఏప్రిల్ 5 వరకు సాగే... పోరు జాతాను జయప్రదం చేయాలని వారు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సభ్యులు మంద సదాలోక్ష్మి, దుప్పట్ సాంబయ్య, మెట్టి శ్యాంసుందర్‌రెడ్డి, బొట్ల ప్రభాకర్, వేణు, యూసుఫ్, దోమ రాకేష్, దాసు రవీందర్, మదన పాల్గొన్నారు.

# ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి

**నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త**

ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ రాజు గురుదేవ్ సుఖదేవ్, 92వ వర్ధంతి (కేఎస్ఆర్ పబ్లిక్ స్కూల్) శ్రీ అభ్యాస్ మోడల్ స్కూల్లో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విదాయర్థిని విద్యార్థులు దేశం కోసం అతి చిన్న వయసులో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి వీర మరణం పొందిన భగత్‌సింగ్ సుఖదేవ్ రాజు గురుదేవ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీకాంత్, వినయ్, ప్రసాద్, రమేష్, సందీప్, వినయ్ కుమార్, రగు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో.....**

భారత విద్యార్థి విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన స్థానిక గురుకుల పాఠశాలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుకేదేవ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గురుకుల కళాశాల ఇన్చార్జి సృజన, ముఖ్య అతిథులుగా పాల్గొని భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్, సురేష్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

నల్లబెల్లి మండలంలోని ఆదర్శవాణి హైస్కూల్‌లో భగత్‌సింగ్, రాజుగురుసుఖ్‌దేవ్ స్ఫూర్తితో విద్యా కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏబీఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్ సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శినాగరాజు, పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏఐఎఫ్‌డీఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక జాగృతి విద్యానికేతన్ స్కూల్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా 92వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా



కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి బ్రిటీష్ పార్లమెంట్ పైన బాంబుల వర్షం కురిపించి చినువవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటీష్ వాళ్లను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన ప్రభోదించిన వీర కిశోరం, విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రధాత భగత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఈగ సత్యనారాయణ,గోదాదేవి, కవిత, రమ్య, సరస్వతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రాధాన్యతను గుర్తించాలి

**చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త**



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ఉపాధ్యాయులు, చిరుధాన్యాల యొక్క ప్రాధాన్యతను గుర్తించాలని నర్సంపేట ఐసీడీఎస్, ఏసీడీపీవో విద్య అన్నారు. ఈ మేరకు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఈ కార్యక్రమంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే చిరుధాన్యాల యొక్క ఆవశ్యకతను వారికి వివరించారు. అలాగే విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఏసీడీపీవో మాట్లాడుతూ ఆరోగ్యవంతులుగా ఎదిగేందుకు చిరుధాన్యాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం, పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి, సూపర్‌వైజర్లు రాధ, మంజుల, అంగన్వాడీ టీచర్లు విజయ, మంజుల, శౌరీలు సరోజన, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రాకతో నర్సంపేటలో బీఎస్పీ పార్టీ నాయకుల అరెస్టు




**నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం అడవిరంగాపురం గ్రామానికి ముఖ్యమంత్రి కేసిఆర్ వస్తున్న క్రమంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సీఎంకు వినతిపత్రం ఇచ్చే క్రమంలో పోలీసులు బీఎస్పీ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగ యువత కొలువుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ పేపర్ లీకేజీపై బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయడం కాదని దమ్ముంటే పేపర్ లీకేజీ తెర వెనుక ఉన్న అసలు ఎవరో వారిని గుర్తించి జరిగిన అన్యాయం గురించి దానికి కారకులైన వారిని అరెస్టు చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో డ్యాగల శ్రీనివాస్, మాసాని రమేషన, బుర్రి సాగర్, వెంది కుమారస్వామి, గాడిపెల్లి రఘుపతి, గొర్రె రామస్వామి, రాదారపు దేవరాజు, మారేపల్లి రాజు, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రక్షణకు జాతీయ స్థాయి బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలి

**నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త**



దేశానికి అన్నంపెట్టే రైతు వెన్నుఎముక లాంటి వాడని అలాంటి రైతులను విపత్తుల నుంచి రక్షించేందుకు జాతీయ స్థాయిలో బీమా సౌకర్యానికి చట్ట భద్రత తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేయాలని ఎన్ఆర్ఐ పిన్నబాస్కర్ కోరారు. ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరిత్యాల వల్ల ఏర్పడుతున్న వడగండ్ల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టానికి గురవుతున్నారని ఇలాంటి పరిణామాల నుంచి రైతులను రక్షించాలంటే నేషనల్ ఇన్సూరెన్స్ నుంచి చట్టబద్ధతత తీసుకు రావాలని ఇందుకోసం తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కేటీఆర్, స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు దేశ ప్రధానికి వినతిపత్రం అందిస్తే బాగుంటుందని కోరారు.

# వీధి కుక్కల దాడిలో మహిళకు గాయాలు

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**



వీధి కుక్కల దాడిలో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రుద్రగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధితురాలి కథనం ప్రకారం రుద్రగూడెం గ్రామానికి చెందిన బిలుపూరి హైమ రోజు వారి కూలిపనిలో భాగంగా వ్యవసాయ పనులకే జాతీయ రహదారిపై వెళుతుండగా సమీపాన ఉన్న వీధి కుక్కలు ఆమెపై దాడి చేయడంతో కుడికాలుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే మేడపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పంచాయతీ సిబ్బంది వీధి కుక్కల నుంచి ప్రజలను కాపాడాలని రుద్రగూడెం గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## నర్సంపేట వార్త

# అనాథ విద్యార్థులకు ఆర్థికంగా చేయూత

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**



మండలంలోని నందిగామ, రంగాపూర్ ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో విద్యనభ్యాసిస్తున్న ఏడుగురు అనాథ బాలికలకు ఎస్ఆర్ఎం ఫౌండేషన్ చింతగట్టు ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చెక్కులను అందజేసే కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అధ్య క్షతన నిర్వహించారు. నందిగామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకుబ్‌రెడ్డి, రంగాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అనాథ బాలికలకు చెక్కులు అందజేసే కార్యక్రమంలో పోతరాజు కిషన్ అనే ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ఎస్ఆర్ఎం ఫౌండేషన్ చింతగట్టు గోశాల నిర్వాహకుడు సర్జన రమేష్ వారి తల్లిదండ్రులైన సయమ్మ రాజలింగం జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. దీని కోసం ఈ రెండు పాఠశాలల్లోని పేద బాలికలకు చెక్కు రూపేనా ఒక్కొక్కరికి పదివేలను అందించడం జరిగిందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేసిన పోతరాజు కిషన్‌తో పాటు సహాయాన్ని అందించిన సర్జన రమేష్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి సంసిద్ధం కావాలి

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**



నేడు అనగా శుక్రవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి క్లస్టర్ ఇంచార్జి హింగ్లె శివాజీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారక్కపేట గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారుకూరి శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా పార్టీ గ్రామ శాఖలో అంతర్గత సమస్యలను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో చర్చించి ఆ విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దీంతో అందరి మధ్య సమన్వయం తీసుకురావడం జరిగిందని వారు తెలియజేశారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి మరోమారు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల రవి, వక్కల చంద్రమౌళి, వైనాల రమేష్, చెన్నమల్ల నర్సయ్య, మేర్గు రాజశేఖర్, కృష్ణమూర్తి, కుమారస్వామి, నాగేశ్వర్, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి నర్సంపేట బస్టాండ్ ఆవరణంలో అగ్నిప్రమాదం

**నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త**



ఆర్టీసి నర్సంపేట బస్టాండ్‌లో గల టీస్టాల్ దుకాణంలో గ్యాస్ లీకై గురువారం మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో డిపోకి చెందిన ఆర్టీసి కానిస్టేబుల్ సిబ్బంది భరత్, దుర్గాప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ బల్గూరి వీరారెడ్డి, ఆదేశాలతో తమ దగ్గరనున్న ఫోంఫైర్‌తో అట్టి మంటలను అప్రమత్తమై చల్లార్చారు. దీంతో బస్టాండులో పెను ప్రమాదం తప్పినట్టు అయ్యింది. లేకపోతే ఈ ఘటనతో ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా జరిగేదని బస్టాండులోని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. సమయ స్ఫూర్తితో మంటలను ఆర్పిన ఆర్టీసి కానిస్టేబుల్ సిబ్బంది పలువురు అభినందించారు.

# తీన్మార్ మల్లన్నపై దాడి, అరెస్టు దుర్మార్గం

-ఇది అధికార పార్టీ పిరికిపంద చర్య -దోపిడీ, కబ్జాలు, దాడులే లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం -కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త : ఏటూరునాగారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ .. గత వారం, 10 రోజులుగా కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కాంలో పాత్ర అంటూ ఆరోపణలు వస్తున్నటువంటి కవితపై ఈడి విచారణ గురించి, అలాగే టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ వ్యవహారంతో తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ పాలన యొక్క నిజస్వరూపాన్ని క్యూ న్యూస్ ద్వారా స్కాంలు, దోపిడీలు, దాడులు భయటపడుతుందనే నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన అనుచరులతో క్యూన్యూస్ కార్యాలయంపై దాడి నిర్వహించాలని, అలాగే క్యూ న్యూస్ నడిపిస్తున్న తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్)ను అరెస్టు చేయడం దుర్మార్గం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే కుట్ర పూరితంగా అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు



అయూబ్‌ఖాన్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు ఖలీల్‌ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్య, ఎంపీటీసీ గుడ్ల శ్రీలతదేవేందర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, ఉపసర్పంచ్ కర్ల రుణ, ప్రజాప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ఉపాధ్యక్షులు వంగపండ్ల రవి, టౌన్ అధ్యక్షులు ఎం.డి.సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, జిల్లా యూత్ కార్యదర్శి ఎం.డి.గౌస్, మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కి, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గద్దల నవీన్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సోదారి హరీష్, మహిళా మండల అధ్యక్షురాలు కట్కూరి రాధిక, సీనియర్ నాయకులు సాధనపెల్లి లక్ష్మయ్య, మామిడి రాంబాబు, తాళ్ళపల్లి నరేందర్, ముమ్మనేని రమేష్, సునార్కని శ్రీనివాస్, నేగారికంటి ముతేష్, ముద్రబోయిన రఘు, రాజేష్,ఉపసర్పంచ్ మహేష్, తూర్పటి కుమారస్వామి, ఈసం జనార్ధన్, సోనప కిరణ్, వెంకటస్వామి, వలస తిరుపతి, గడ్డం మహేష్, వార్డు సభ్యులు పడిదల హనుమంతు, చిక్కుల మానస, నాగమణి, ఈసం వీరయ్య, కావిరి మొండయ్య, సోదారి పోషయ్య, జిమిడా రవి, కొండగొర్ల మోహన్, కుమ్మరి నర్సింహులు, ఇర్సవడ్ల కిరణ్, పాగ నాగరాజు, గికూరు భాగ్య, సిఆరజ్, యూత్ నాయకులు ముస్తఫా, లక్ష్మణ్, ఖయ్యూం, సంపత్, నూతి లక్ష్మణ్, గణేష్, ఖుష్‌కుమార్, నాగవత్ కిరణ్, జగన్, మనోహర్, సాంబ, జగన్, సద్దాం, అఖిల్, సర్వసాయి, జిమిడా కళ్యాణ్, పెద్ది రాజబాబు, నాగవత్ కిరణ్, దుర్గం అరుణ్, కొండగొర్ల రాజేష్, పడిదాల లక్ష్మీనారాయణ, ఇర్సవడ్ల కిరణ్, గికూరు భాగ్య, అమృత్, పాపెల్లి రాజేష్, నాగసాగర్, మౌలాన, సురేష్, దాగూర్, శ్రీకాంత్, ఎస్.ఎస్.యూ.ఐ విద్యార్థి నాయకులు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరం

ములుగురూరల్, ప్రభాతవార్త : ములుగు మండలం రాయిని గూడెం పీహెచ్‌సీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్యాంపును వసతుల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనితరాణి రిబ్బన్‌కట్ చేసి మాట్లాడుతూ .. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మసరగాని వినయ్‌కుమార్, ముడత నవల్లి మోహన్, శ్రీధర్, చిట్టిబాబు, ముంద మొగిలి, యూనియన్ బ్యాంక్ అధికారులు, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్యాధికారులు నవ్యరాణి, ఆప్తమాలిక్ వినయ్, డీఈవో మమత, హెల్త్ సూపర్‌వైజర్ ఉష, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఏఎన్ఎంలు గంట రమ, సావిత్రి,



ఆశాలు మంజుల, పూలమ్మ, మమత, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు చేయడం అనైతికం

ములుగు రూరల్, ప్రభాతవార్త :



ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రభుత్వ సిగ్గు చేటు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి అన్నారు. ప్రభుత్వం చేసే తప్పిదాలను జర్నలిస్టులు ఎత్తి చూపితే వారి మీద అక్రమ కేసులు పెడుతున్నారని, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడితే వైఎస్సార్‌టీపీ సహించబోదని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు, అన్యాయాలు చేస్తుంటే జర్నలిస్టులు ప్రశ్నించినందుకు గాను అక్రమ కేసులలో ఇరికించడం చాలా బాధాకరమని తెలిపారు. జర్నలిస్టులకు అండగా వైఎస్సార్‌టీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే భూకబ్జాలు చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనబడడం లేదా అని అన్నారు. టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకేజీలో లక్షల మంది నిరుద్యోగులు ధర్నాలు చేస్తే పట్టించుకోని ఈ ప్రభుత్వం బొంద పెట్టాల్సిందేనని అన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో ముందుకుపోవాలి

ములుగు, మార్చి 23, ప్రభాతవార్త : వైఎస్సార్‌టిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అన్న తిరుపతి ఆధ్వర్యంలో భగత్ సింగ్, సుఖ దేవ్, రాజ్ గురు ల 92 వ వర్ధంతి వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి నిద్ర లేకుండా చేసిన యువ వీర కిశోరాలు సుఖదేవ్, భగత్ సింగ్, రాజ గురు, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం వీరితోనే పుట్టి దని తెలిపారు. వీరి త్యాగాలను స్మరించుకుంటూ ఆ స్ఫూర్తితో మనం కూడా దేశ భక్తిని గుండెల్లో నింపుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు ఒద్దుల లక్ష్మీ ,, ములుగు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్, వెంకటాపురం మండల అధ్యక్షులు బల్ల ప్రతాప్, యూత్ అధ్యక్షులు చేను నరేష్, పార్టీ సీనియర్ నాయకులు పావురాల బిక్షపతి, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండీ. అబ్బాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లెట్స్ ద్వారా పోషక విలువలు

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ



ములుగు, మార్చి 23, ప్రభాతవార్త : ప్రతి రోజు భోజనంలో ఏదో ఒక రకం మిలెట్స్ తీసుకోవాలని ఐసిడిఎస్ సర్కిల్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ తెలిపారు. పోషణ పక్వాడ, పోషణ పక్షం లో భాగంగా గురువారం ములుగు ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ వయస్సు వారికైనా ప్రతిరోజు భోజనంలో ఏదో ఒక రకం మిల్లెట్స్ ఉండే విధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా 6 నెలలు నిండిన బాబుకి అన్న ప్రాసన చేశారు. 6 నెలలు నిండిన ప్రతి బిడ్డకి ఉగ్గు జావలాగ చేసి పెట్టాలని, ప్రతి రోజు బాలామృతం కూడా పెట్టాలని అందులో మంచి పోషకాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంలో హ్యాండ్ వాష్ చేసి చూపించారు. ఇంటి పెరటిలో పెరిగిన కూరగాయలు ఆకు కూరలు పండ్లు ఇవి ఆర్గానిక్‌గా ఎక్కువ మందులు లేకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం సభ్యులు, ఆశాలు రజినీ, రమ, గర్భిణీ, స్త్రీలు, పాలిచ్చే తల్లులు, ఫాదర్స్, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రీజనల్ కో.ఆర్డినేటర్ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

-సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహూల్‌నాయక్



ములుగురూరల్, ప్రభాతవార్త : రీజనల్ కో.ఆర్డినేటర్ కార్యాలయాన్ని ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సీ వో వెంటనే ములుగు జిల్లాలో ఏర్పాటు చేయాలని -సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహూల్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ములుగు జిల్లా ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు అయినప్పటికి కూడా రీజనల్ కో.ఆర్డినేటర్ కార్యాలయాన్ని ములుగులో ఏర్పాటు చేసి తదనంతరం ఆ కార్యాలయాన్ని మహబూబాబాద్ జిల్లాకు తరలించడం జరిగిందని, పరిపాలన సౌలభ్యం కొరకు ఏర్పడితే వాటిని కొంతమంది జిల్లా అధికారులు, అందులో పనిచేసే సిబ్బంది సౌకర్యం కొరకు ఇట్టి కార్యాలయాలన్ని తరలించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, సౌకర్యం కోసం ప్రతి జిల్లాలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, ములుగు జిల్లా కేంద్రం నందు వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని, లేని యెడల పెద్ద ఎత్తున సేవాలాల్ సేన సమక్షంలో ధర్నాలు చేస్తామని అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు

మంగపేట రూరల్, ప్రభాతవార్త :



మంగపేట మండలం కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలోని ఇందిరా కాలనీలో ఎన్ఆర్జీఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చ శేషగిరిరావు, మంగపేట మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేసి సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై ఇందిరా కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ఆర్గనైజింగ్ సెక్రటరి చల్ల గురుగుల తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు సత్యనారాయణచారి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, కోశాధికారి పగడాల వెంకట్‌రెడ్డి, యూత్ కమిటీ ఉపాధ్యక్షులు యాస నాగేందర్, తుక్కాని వంశీ, కమిటీ సభ్యులు ప్రసాద్, శ్రీహరి, మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు తుక్కాని భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కోశాధికారి కళ్యాణి, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మీ, ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి జాడి రవి, సంయుక్త కార్యదర్శి చుక్క రీసస్, రైతు కమిటీ సభ్యులు సాంబయ్య, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య, ఇందిరా కాలనీ వాసులు బానోత్ హరియా, నూనావత్ శాంత, జాడి సమ్మక్క, పోగుల కిరణ్, జాడి లక్ష్మయ్య, గోగుల మంగ, పార్టీ నాయకులు మొట్టు వెంకట్‌రెడ్డి, బి.బాలు, పాల్గొన్నారు.

## అమరులను స్మరించుకుందాం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

ములుగు, మార్చి 23, ప్రభాతవార్త :



భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92 వ వర్ధంతి వేడుకలు ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆధ్వర్యంలో గురువారం ములుగులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తస్లీమా మహ్మద్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరులు స్మరించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రిజిస్ట్రేషన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు రూ.10వేల నష్టపరిహారం

## వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## నష్టపరిహారాన్ని తొందరగానే చెల్లిస్తాం

## కౌలురైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**నెల్లికుదురు(పెద్దవంగం), ప్రభాతవార్త**

రైతుల బాదలు తెల్సు,నేను రైతునే, నేను వ్యవసాయం చేస్తున్నామని రైతులు ఆధైర్యపడొద్దని రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భరోసా కల్పించడమే,కాకుండా స్వయంగా పంటను పరిశీలించడానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలంలోని రెడ్డికుంట తండా, పోచారం,వడ్డెరకొత్తపల్లి, బొమ్మకల్ గ్రామాలలో గురువారం నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు రైతులు వివరిస్తూ..తమకు జరిగిన పంటనష్టంపై పరిహారం చెల్లించాలని కోరగా అందుకు సిఎం మాట్లాడుతూ.. నేనుకూడా రైతుబిడ్డనే అని వ్యవసాయం సాగుచేస్తానని అకాలవార్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో స్వయంగా పరిశీలించడానికే రావడం జరిగిందని రైతులకు తెలిపారు. పంటనష్టం అంచానబట్టి ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావులు కూడా వ్యవసాయం చేస్తారని మేమంతా రైతులం కాబట్టే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసమే కృషిచేస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా ఉండాలన్నారు. అదేవిధంగా కౌలురైతులను కూడా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, అందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. స్వయంగా కలెక్టర్లు, రైతులను, కౌలురైతులను పిలిచి పూర్తివివరాలు తెలుసుకున్న తర్వాతనే దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులను ఆదుకునేది రాష్ట్రప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతిరాథోడ్, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిలు జోగినపల్లి సంతోష్‌రావు, పసునూరి దయాకర్, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డి ఎస్‌రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్సీ పూర్ణం సతీష్, మాజీ ఎమ్మెల్యే నెదురుకొమ్ముల సుధాకర్‌రావు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, సీఎం పిఆర్‌వో స్మితాసభర్వాల్, వ్యవసాయశాఖ కమీషనర్ రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్లు అభిలాషఅభినవ్, ఎం.డేవిడ్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వేలకోట్లు నెలపాలు..

## ఎండిపోయిన హరితహారం మొక్కలు

## పట్టించుకొని అధికారులు



**మహబూబాబాద్, మార్చి23, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం పథకంలో భాగంగా నాటిన మొక్కలన్ని ఎండిపోయాయి. రాష్ట్రప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసి మొక్కలు నాటిస్తే వాటి సంరక్షణ బాధ్యత తీసుకునే అధికారులు పట్టించుకోకపోవడంతో మొక్కలన్ని నెలమట్టం అయ్యాయి. ఇందులో భాగంగా మహబూబాబాద్ నుండి బయ్యారం వరకు రహదారికి ఇరువైపుల నాటిన మొక్కలకు సంరక్షణ లేక పూర్తిగా ఎండిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న చెట్లను రోడ్డువెడల్పులో భాగంగా వాటిని తొలగించి హరితహారం కింద మొక్కలు నాటారు. ఈ మొక్కలు పెరిగి పెద్ద మానవాళికి, జీవులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని, మొక్కల వల్ల ఆక్సి జన్ మెండుగా ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేసి మొక్కలు నాటిస్తే అధికారులు మాత్రం వాటిసంరక్షణను గాలికొదిలేశారు. దీంతో ప్రజాధనం వృధా అవుతుందని పలువురు వాపోతున్నారు. మళ్లీ వర్షాకాలం రాగానే ఇదే స్థలంలో మళ్లీ హరితహారం పెరుతో మొక్కలు నాటుతున్నారని ఇలా ప్రతియెటా ఇదే తతాంగం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతున్నందున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంచాలి

## జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము

**జనగామ టౌన్, మార్చి23 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 5వేల పాఠశాలల్లో "లైబ్రరీ రీడింగ్‌కార్నర్"లను ఏర్పాటు చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము తెలిపారు. ఇందులో భాగంగా జనగామ జిల్లాలో 152పాఠశాలల్లో వీటిని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ బుక్ ట్రస్టు, రూమ్ టూ రీడ్ ట్రస్టు వారి సౌజన్యంతో విద్యార్థుల తరగతి స్థాయికి అనుగుణంగా గ్రంథాలయ పుస్తకాలను విభజించి ప్రతిపాఠశాలకు 259పుస్తకాలను అందించామన్నారు. 152 పాఠశాలల్లో గ్రంథాలయ పుస్తకాల బాద్యతను నిర్వహించే ఉపాధ్యాయులకు గ్రంథాలయ నిర్వహణపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఏఎంవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకశిల బీఈడీ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రీడింగ్ కార్నర్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోఉంచాలని సూచించారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంచడానికి పదజాల అభివృద్ధికి గ్రంథాలయాలు తోడ్పడుతాయన్నారు. ప్రతిరోజు అన్ని తరగతులకు గ్రంథాలయ పీరియడ్‌ను నిర్వహించాలని తెలిపారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులందరిని సన్నద్దం చేయాలని కోరారు. అలాగే తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని, విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచడమే ప్రథమ కర్తవ్యంగా భావించాలని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం కోర్సు డైరెక్టర్ మల్లికార్జున్, మాస్టర్ ట్రెయినర్లు సోమరాజ్, అనిల్, టెక్నికల్ ఇన్‌చార్జిలు నవీన్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ గణేష్



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

మండలం కేంద్రంలో పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ గణేష్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ చంద్రకాంత్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కంటి వెలుగు పనితీరును అక్కడున్న ప్రజాప్రతినిధులు, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి అల్లం రాజ్‌కుమార్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌వో సదానందం, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఇటీవల మరణించిన యూసుఫ్ షరీఫ్ సియాసి జునోన్ సీనియర్ ఉర్దూ జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి రిపోర్టర్‌గా పని చేస్తున్న యూసుఫ్ షరీఫ్ మరణించడం చాలా బాదాకరమని వారి కుటుంబాన్ని మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ముస్లిం రిపోర్టర్లు మోహమ్మద్ సాజీద్‌పాషా, మహమ్మద్ అబ్దుల్ రజాక్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ బషీర్, మహమ్మద్ బాబర్, అమీర్, ముదస్సిర్, ఫిరోజ్, బాబా, మహమ్మద్, రియాజ్ పాల్గొనగడం జరిగింది.



# కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణంకు నేడు శంకుస్తాపన చేయనున్న ఎమ్మెల్యే చల్లా

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నేడు 7 కోట్ల వ్యయంతో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్తాపన చేయనున్నారు.కొన్ని రోజులుగా కంఠాత్మకూర్ వాగుతో ప్రజలు ఇబ్బందులు పడుతూ బ్రిడ్జ్ నిర్మాణం కోసం ఎదురుచూశారు.ఈ బ్రిడ్జిపై పలు పత్రికల్లో వరుస కథనాలు,ప్రతిపక్ష నాయకుల విమర్శలు కూడా ఎదుర్కోవడం జరిగింది.ఇప్పటికైనా ఈ బ్రిడ్జి నిర్మాణంకు మోక్షం కలుగుతున్నందున ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.హైలెవల్ బ్రిడ్జికి కృషి చేసి నిర్మాణ పనులకు శంకుస్తాపన చేయనున్న ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డికి ప్రజలు దన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మూడు సంఘాలు (ఏఐఏడబ్ల్యూ, సీఐటీయూ, ఏఐకేఎస్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఛల్లో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం గ్యానం వాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక కర్షక వ్యతిరేకంగా అనేక విధానాలు తీసుకువచ్చిందని, ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతుందని, గ్రామీణ ఉఆపధి పథకాన్ని తగ్గించి రోజు రోజుకు ప్రజలకు పనిదూరం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా అణగారిన వర్గాలలో మతోన్మా భావాజాలన్ని ఎక్కించి కులాల పేరుతో మతాల పేరుతో చిచ్చు పెడుతుందని, దీనికి వ్యతిరేకంగా మూడు సంఘాలు ఆధ్వర్యంలో కార్మిక కర్షక మైత్రి పేరుతో ఏప్రిల్ 5న 10 లక్షల మందితో ఢిల్లీ కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నామనని తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షుల పొద్దిల చిట్టిబాబు, అంబాల పోషాలు, జాగటి చిన్న, పసిక రాంబాబు, నాయకులు కోటయ్య, హర్షవర్ధన్, మహేందర్, రాజేశ్వరి, పాయం శారద, సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్‌కు స్వాగతం పలికిన నగర మేయర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
ఇటీవల అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రంగాపురం గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడండి

## బల్దియా ఇంచార్జి కమీషనర్ ప్రావీణ్య



ప్రభాతవార్త- పోచమ్మమైధాన్:
పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని బల్దియా ఇన్జార్జి కమీషనర్ పి.ప్రావీణ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పన్నులు చెల్లించడానికి ఇంకా కేవలం ఎనిమిది రోజుల వ్యవధి ఉన్నందున నగర వాసులు బకాయి పడి ఉన్న పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని బల్దియా వ్యాప్తంగా ఉన్న ఈ సేవా చెల్లింపు కేంద్రాలతో పాటు ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న బల్దియా రెవిన్యూ సిబ్బందికి పన్నులు చెల్లించవచ్చునని రాత్రి 9గంటల వరకు అట్టి కేంద్రాలు పని చేస్తాయని, చెల్లింపు కేంద్రాలతో పాటు అమెజాన్ ఆప్‌లో కూడా పన్నులు చెల్లించే సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అట్టి సదవకాశాన్ని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు. మార్చి 31 తర్వాత పన్నుపై రెండు శాతం అపరాధరుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. గురువారం ఎస్ఆర్ కళాశాల బకాయిపడి ఉన్న ఆస్తి పన్ను రూ.5,00,860 విలువగల చెక్కును సదరు సంస్థ యాజమాన్యం నుండి కాజీపేట డిప్యూటి కమిషనర్ జోనా ఆర్.ఓ. శ్రీనివాస్, ఆర్ఐ శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు సేకరించారు.

# ఆహారంలో చిరు ధాన్యాలు ఉండేలా చూసుకోవాలి

## మండల వైస్ ఎంపిపి ఏస్రా



భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 23:
ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో చిరు దాన్యాలు ఉండేలా చూసుకోవాలని మండల వైస్ ఎంపిపి ఏస్రా అన్నారు. గురువారం సిడిపివో స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషన పక్వాడ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో చిరధాన్యాలు తీసుకుంటే చిన్ని పిల్లల పెరుగుదలకు అవసరమయ్యే ఖనిజలవణాలు, ఐరన్ జింక్, పోటాషియం, మెగ్నేషియం, క్యాల్షియం, విటమిన్లు సమృద్ధిగా లబిస్తాయని అన్నారు. ఫోషకాహారం తీసుకోవడం వలన వచ్చే వ్యాధులను అరికట్ట వచ్చని తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్తాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రజనా చారి, అంగన్వాడి సూపర్‌వైజర్, టీచర్లు, ఆశావర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు చూపుకై కంటి వెలుగు కార్యక్రమం

## జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్‌బాబు



భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 23:
మండల కేంద్రంలోని గాంధీ నగర్‌లో పిహెచ్‌సి వైద్యుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసేకోవాలని అన్నారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రీడింగ్ గ్లాసులు రెటినా కు సంభందించిన పరీక్షలు నిర్వహిస్తారని ఇప్పటికి మండల కేంద్రంలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించామని అవసరమైన వారికి ప్రెస్‌కృప్షన్ గ్లాసులు అందించామని అన్నారు. ప్రజల్లోని రుగ్మతలను కంటి సమస్యల నుండి కాపాడుకోడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ఎంపిడివో ఎల్.భాస్కర్, గాంధీనగర్ సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ రాజయ్య, మానిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి, ఎంపిటిసి గోపి శర్మ, వార్డు సభ్యులు తాళ్లపల్లి కుమారస్వామి, అనిల్, సుమన్, రజిత, చైతన్య వైధ్య సిబ్బంది ఆశావర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:
పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షోత్సవాల సందర్భంగా గురువారం మూడవ డివిజన్ ఆరెపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీవో విశ్వజ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం కొర్రలు, సామలు, అరికలు, ఊదలు, అందు కొర్రలు, మినుములు, ఈ ఆరు అత్యంత పోషక విలువలు గల ధాన్యాలను తప్పక మూలహారంగా తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు. అనంతరం విద్యార్థులకు చిరుధాన్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, రాధా, ప్రాజెక్టు అధికారి అంగన్వాడీ టీచర్స్, పాఠశాల ఉపాధ్యాయులు బాలింతలు, గర్భిణీలు, పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక కోడులను రద్దుచేయాలి

## కనీస వేతనం 25వేలకు పెంచాలని డిమాండ్



హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 23:
కార్మిక వ్యతిరేక కోడులను రద్దుచేయాలని కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో బాగంగా ఎఫ్రిల్ 5న చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న రైతులకు న్యాయం చేయలేదని అన్నారు. కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మిక వ్యతిరేక కోడులను అమలు చేసిందని అన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే నిలిపి వేయాలని లేకుంటే రైతుల అగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మిక కనీసం 26వేలు పెంచాలిని పెన్షన్ పదివేలు చెల్లించాలని మధ్యతరగతి రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు కరణ, అనిఫా,అజిమా, వెంకన్న, సమ్మయ్య, రాజు, మౌనిక, లత, సతీష్ పాల్గొన్నారు.

# దామెర యూత్ నాయకుల సేవలు మరవలేనివి

ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 23:
మండల కేంద్రంలోని దామెర గ్రామంల బుధవారం జరిగిన వక్రిషావలి జాతరలో కుల మతాలకు అతీతంగా దామెర గ్రామ యువకుల ఆద్వర్యంలో భక్తులకు అందించిన మంచినీటి సేవలు అభినంద నీయమని జాతరకు వచ్చిన భక్తులు కొనియాడారు. రెండు వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న పక్రిసా వలి జాతర ఏర్పాట్లు నిర్వాహకులు అంగ రంగ వైభంగా ఏర్పాటు చేశారు. ప్రతీ యేడు నిర్వహిస్తున్న ఈ జాతరకు మండల కేంద్రంలోని చుట్టూ నాలుగు జిల్లాల ప్రజలు కుల మతాలకు అతీతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి సంవత్సరం ఉగాధి పర్వదినం పురష్కరించుకుని దామెర గుట్టపై పరమ భక్తుడైన పక్రిసా వలి జాతర నిర్వహిస్తారని కులమతాలకు అతీతంగా భుక్తులు జెండాలు పట్టుకుని గుట్టపైకి ఎక్కుతారని అన్నారు. గుట్టపైన ఉన్న పక్రిసా వలి సమాధిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని ఇక్కడి ప్రజలు నమ్మకం. జాతరకు వచ్చిన భక్తులకు సేంలందించి యూత్ సభ్యుల్లో యూత్ అధ్యక్షులు సంఘా రమేశ్, సందీప్, అనిల్, ప్రవీణ్, రాకేశ్, స్వంత ఖర్యులతో మంచి నీటి సౌకర్యం కల్పించారు. ఈ సంధర్బంగా గ్రామానికి చెందని సతూరి చంద్రమౌళి, మైఫాల్ యువకులను అభినందించారు.



# సిపిఐ ప్రజా పోరు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 23:
మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామం అంబేడ్కర్ చౌరస్తాలో మండల సిపిఐ నాయకల ఆధ్వర్యంలో సిపిఐ ప్రజా పోరు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ రాష్ట సమితి సభ్యులు అదరి శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఈనెల 25న నిర్వహించ తలపెట్టిన రాజాపూర్ యాత్ర మొదలై సిపిఐ రాష్ట కార్యదర్శి కామ్రెడ్ కొనిమినేని సాంబశివరావు అధ్యక్షతన ప్రారంభమై భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంకు చేరుతుందని అన్నారు. అదే రోజు ముల్కనూర్ గ్రామంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట ప్రజా వ్యతిరేక విధానాలపై సమర పోరు సాగించాలంటే ఇలాంటి బహిరంగ సభలు విజయవంతం చేయాల్సిన అవసరనం ఉందని అప్పుడే సామాన్య ప్రజలు గర్వంగా జీవించే అవకాశం ఉంటుందని లేకుంటే దేశం కార్పోరేట్ కబంద హస్తాల్లోకి వెల్తుందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేశ్, కిషన్, బాలరాజు, కుమారస్వామి, రవి, వీరస్వామి, మౌనిక, స్వప్న, మమత, తదిరులు పాల్గొన్నారు.

# కమలపూర్ గ్రామ రెడ్డి కుల అధ్యక్షునిగా తిరుపతి రెడ్డి

కమలాపూర్ ప్రభాతవార్త మార్చి23:
కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయిది రెడ్డికులానికి అధ్యక్షునిగా కట్కూరి తిరుపతి రెడ్డి ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘంలో ఎప్పుడూ చురుకుగా పాల్గొనే నాకు గ్రామ కులసంఘం నాయకులు మిత్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని కులం సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షునిగా ఎన్నిక కావడానిక సహకరించిన మండల జిల్లా గ్రామ నాయకులకు కుల పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పల్లె కర్ణాకర్ రెడ్డి, సెక్రెటరి కట్కూరి జైపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కట్కూరి వెంకట్ రాంరెడ్డి, కోశాధికారి కట్కూరి చంద్రా రెడ్డి, డైరెక్టర్స్ ఎండ్లపెల్లి తిరుపతి రెడ్డి, పెండ్యాల చంద్రారెడ్డి,

# స్కాములు, లీకులు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు

**- పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పరీక్ష పత్రాల లీకులు, అన్నిరంగాల్లో కుంభకోణాలు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదని పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ పట్టణకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నారో వివరించారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల 2019లో ఇంటర్మీడియట్ పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన నిర్లక్ష్యం వలన దాదాపు 22మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా ఈ ప్రభుత్వంలో చలనం రాలేదని ఆరోపించారు. అంతేగాకుడా దాదాపు ఆరులక్షల మంది విద్యార్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాస్తే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, కార్యదర్శి యొక్క నిర్లక్ష్యం వల్ల పరీక్షా పత్రాలు లీకై కోట్లరూపాయల దందా జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిఘా విభాగం ఏం చేస్తుందని చెప్పి ప్రశ్నించారు. గ్రూప్ 1 పరీక్షలు రాయడానికి విదేశాల నుంచి విద్యార్థులు లక్షల రూపాయల ఖర్చుతో విమాన టికెట్లు కొనుక్కొని హైదరాబాద్‌కు వచ్చి పరీక్షలు రాస్తే బాధ్యతారహితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి చేతులు దులుపుకున్నదని తప్ప ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, కార్యదర్శులపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ హాత్ సే హాత్‌జోడో పాదయాత్రను నేడు(శుక్రవారం) జనగామ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్‌పాఈర్ట కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**- స్థానిక ఎమ్మెల్యేకు అభివృద్ధిమీద ద్యాసలేదు..:**

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి అభివృద్ధి మీద ద్యాస లేదని, ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయి. ఏ భూమి కబ్జా చేయాలని చూస్తారు తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. మండలానికో ఇద్దరు ముగ్గురు అనుచరులను పెట్టుకుని భూకబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కేసీఆర్ ఉద్యమ కారులను పక్కనపెట్టి ఉద్యమ ద్రోహులకు పదవులను అంటగట్టారని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీతోనే దేశానికి న్యాయం జరిగిందని ఆయన తెలిపారు.

**- కాంగ్రెస్‌పార్టీలో వర్గాలు లేవు..:**

కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని, పొన్నాల లక్ష్మయ్య నా ఇంటికి వచ్చి పార్టీలో చేరమని అడిగారని, ఇప్పుడు నా గెలుపుకోసమే పొన్నాల లక్ష్మయ్య తిరుగుతున్నాడని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. టీపీసీసీ ఎన్నికలలో గాంధీ భవన్‌లో ఓటువేసినట్లు ఆయన తెలిపారు. తన రాజకీయ జీవితం మచ్చలేనిదని, తన స్వార్థం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసమే పార్టీలో పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసమే జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే పందొమ్మిదిరకాల సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. సమావేశంలో మోటె శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ పట్టణ కమిటీ జాయమల్లేశం, కురుమసంఘం నాయకులు ఆలేటి సిద్దిరాములు, సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్దారెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, పిక్క బీరప్ప, బొరెల్లి సిద్దులు, భోగారం దయాకర్‌రెడ్డి, మోటె లింగయ్య, బొట్ల నర్సింగరావు, మచ్చ ప్రవీణ్, గంధమల్ల కమలాకర్, డానియల్, ప్రభాకర్, ధర్మగోవర్ధన్‌రెడ్డి, సర్వల నర్సింగరావు, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, వగలబోయిన యాదగిరి, లింగాల నర్సిరెడ్డి, దేవులపల్లి నారాయణ, సుదగాని కృష్ణ,కుర్రెంల రవికుమార్, నామాల భిక్షపతి, ముచ్చల రాజిరెడ్డి పాల్గొన్నారు.




## బీజేపీ ఎస్సీవర్గీకరణ పట్ల నిర్లక్ష్య ధోరణిని వీడాలి



**రఘునాథపల్లి, మార్చి23 ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు గత 28ఏళ్లుగా మద్దతు తెలిపి దేశంలో అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లుగా దేశంలో అధికారంలో ఉండి కూడా ఇచినచన హామీని నెరవేర్చకుండా మాదిగలకు, ఉపకులాలను బీజేపీ పార్టీ దారుణంగా మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బూరి సతీష్ మాదిగ అన్నారు. మాదిగల సంగ్రామ యాత్ర 18వ రోజులో భాగంగా రఘునాథపల్లి మండలం గురువారం చేరుకుంది. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేశ్, మహాజన సోషల్‌పార్టీ జనగామ జిల్లా కో ఇన్‌చార్జి జేరిపోతుల సుధాకర్ తదితరులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సతీష్ మాదగ మట్లాడుతూ ప్రజలను నమ్మించడంలో, నమ్మిన ప్రజలను దారుణంగా మోసం చేయడంలో బీజేపీ పార్టీకి నోబెల్ బహుమతి ఇవ్వవచ్చునని ఎద్దేవా చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యారంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగ జాతి తీవ్రంగా నష్టపోతుందన్నారు. గతంలో మాదిగలను మోసం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని బీజేపీకి కూడా అదేగతి పడుతుందని జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు తిరగబడితే బీజేపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. బీజేపీ మీద జరగబోయే యుద్ధానికి మాదిగలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఏప్రిల్ 4న జరిగే ఛలో హైదరాబాద్‌కు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో పల్లెలు పటిష్టంగా ఉన్నాయి

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి23 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు ద్వారా పల్లెలు పటిష్టంగా ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ పంచాయతీ అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మండలస్థాయి నేషనల్ పంచాయతీ అవార్డ్స్‌కు ఎంపికైన గ్రామాలకు ప్రశంసపత్రాలు, మెమెంటోలు అందచేశారు. అలాగే మండల స్థాయి, జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను, ఉపసర్పంచ్‌లను శాలువాతో సన్మానించి ప్రశంసపత్రాలను అందించి మెమెంటో బహుకరించి అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి పట్టాలెక్కితేనే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతోటి గాంధీజి కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించడం కోసం సీఎం కేసీఆర్ పల్లెప్రగతి అనే వినూత్నమైనటువంటి కార్యక్రమాన్ని తీసుకుని పల్లెల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు మౌలిక సదుపాయాలు కలినపంచడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే కేసీఆర్ పల్లెప్రగతి ద్వారా గ్రామపంచాయతీలకు ప్రతినెలా టెన్షన్‌గా నేరుగా గ్రామపంచాయతీ ఖాతాలకు నిధులు జమ చేస్తున్నారని తెలిపారు. తద్వారా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు అందుబాటులో ఉండడంతో ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు ప్రగతి పథంలో దూసు కెళ్లుతున్నాయని తెలిపారు. తొమ్మిది అంశాల్లో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామాలకు తొమ్మిది విభాగాల వారిగా ఎంపికైన పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మూడు అవార్డులను ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు టి.సురేష్‌కుమార్, నాగరబోయిన మణెమ్మ యాదగిరి, కోతి రేణుక రాములు, చల్ల ఉమాసుధీర్‌రెడ్డి, గోవిందు ఆనందం, అనుమాల మేల్లశం, భూక్యరాజు, గాదె చంద్రయ్య, విమల నర్సయ్య, మోదంపల్లి అనూష, వార్డు సభ్యుడు బూర్ల విష్ణు, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, ఇన్‌చార్జి ఎంపీడీ శ్రీధర్‌స్వామి, ఎంపీవో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, మండల అధనయక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులు టెన్ జీపీఏ సాధించాలి

**- ప్రొఫెసర్ డాక్టర్ మితిన్ అహ్మద్**



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి23 ప్రభాతవార్త :** మండలపరిధిలోని శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌ఫూర్‌ల ఉన్నత పాఠశాలలను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ రాష్ట్ర పరిశీలన కమిటీ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ మితిన్ అహ్మద్ గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి పదవ తరగతిలో టెన్ జీపీఏ పొంద డానికి విద్యార్థులు అవలంభిస్తున్న మెళకువలు అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నేర్పిస్తున్న నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు విద్యార్థులతో పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పట్టుదలతో చదివి టెన్ జీపీఏ సాధించి చదువుకున్న బడికి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజామొయినుద్దీన్, ప్రవీన్, ఉపాధ్యాయులు శార్వాణి, రవికుమార్, శ్రీకాంతన, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దులగుట్ట హుండీల ఆదాయం రూ.5.49లక్షలు

**బచ్చున్నపేట, మార్చి23 ప్రభాతవార్త :** ప్రముఖ దైవక్షేత్రాల్లోను ఒకటిగా పేరుపొందిన మండలంలోని కొడ్వటూరు స్వయంభూ సిద్దేశ్వరస్వామి సిద్దులగుట్ట ఆలయ హుండీల లెక్కింపు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ మాట్లాడుతూ గత మూడు నెలల బ్రహ్మోత్సవాల గర్భగుడి ఇతర హుండీల లెక్కింపు నిర్వహించగా రూ.5,49,464 ఆదాయం లభించినట్లు తెలిపారు. భక్తులు మొక్కుబడుల వస్తుకానుకలు రశీదుల రూపేన వచ్చిన ఆదాయం తెలియపరచబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండకు చెందిన పర్యవేక్షణ అధికారిగా బి.సుమతి, ప్రధాన పూజారి ఓం నమశివాయ, జూనియర్ అసిస్టెంట్ చల్ల రాజేందర్‌రెడ్డి, సిబ్బంది భానుచందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, సదాశివుడు, మహాశివుడు, సంఘమేశ్వర్, లెక్కింపు సిబ్బంది మహబూబాబాద్ సిబ్బంది శ్రీ వెంకటేశ్వర సేవా సమితి పాల్గొన్నారు.



## నిప్పంటుకుని పత్తి దగ్ధం



**చిల్పూర్, మార్చి23 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో కీసర జగన్మోహన్‌రెడ్డి ఇంట్లో ప్రమాదవశాత్తు పత్తికి నిప్పంటుకోవడంతో దాదాపు ఐదుక్వింటాళ్ల పత్తి దగ్ధమై నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. కాయకష్టం చేసి అప్పుచేసి పెట్టుబడి పెట్టి చేతికి అందిన పత్తి దగ్ధం కావడంతో వారు ఆవేదన వ్యక్తంచేశారు.

# నరేంద్రమోడీ సక్షేమ పథకాల ద్వారానే గ్రామాల అభివృద్ధి

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి



బచ్చన్నపేట, మార్చి23 ప్రభాతవార్త :
నరేంద్రమోడీ సంక్షేమ పథకాల ద్వారానే గ్రామాల అభివృద్ధి జరిగిందని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ స్వశక్తికరన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆమచంద్రాపురం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయగా సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి హాజరై పార్టీ నూతన గద్దె జెండాను ఆవిష్కరణ చేశారు. బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతం కొరకు ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ నియంతృత్వ పోకడలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కష్టపడి చదివిన నిరుద్యోగ యువతకు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ వలన పరీక్షా పత్రాలు లీకేజీ బాగోతం వలన అన్యాయం జరిగిందని, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు మద్దతుగా రాష్ట్ర క్యాబినెట్ మొత్తం ఢిల్లీలో మకాం వేసి రాష్ట్రాన్ని గాలికి వదిలేశారని అన్నారు. రామచంద్రాపురం గ్రామం నుంచి పార్టీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆముదాల పెద్దమల్లారెడ్డి, నర్మెట కనకయ్య, ఎండి.జహంగీర్, ఆముదాల సంపత్‌రెడినడ, పొన్నబోయిన నరేష్, మోకు ప్రతాప్‌రెడ్డి, చీర మహేష్, నర్మెట నందకిషోర్, నేరళ్ల మురళి అధికసంఖ్యలో బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కేవీఎల్ ఎన్.రెడ్డి, ఉప్పల్ ప్రభారి ముక్కెర తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, బల్లశ్రీనివాస్, మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, మండల నరపధాన కార్యదర్శి జూకంటి గణేష్, బంగారు మహేష్, గద్దరాజు, కరుణాకర్‌రెడ్డి, శైలజ రమేష్, మల్లారెడ్డి, శ్రీకాంత్, నరేందర్, నాగరాజు, మధు,కుమార్ పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## భగత్‌సింగ్ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను చేపడతాం

పాలకుర్తి, మార్చి23 ప్రభాతవార్త :



కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని సీఐటీయు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సోమన్న హాజరై మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటీష్ వారి బానిసల నుంచి విముక్తి కలిగించే ప్రయత్నంలో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఉరికంబానికి చిరునవ్వుతో వేలాడుతూ ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. భారత దేశ స్వతంత్రంకోసం 23ఏళ్ల యువప్రాయంలోనే ఉరికంబం ఎక్కిన భగత్‌సింగ్ నేటికి ఎందరికో ఆదర్శంగా నిలుస్తాడన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో జరుగుతున్న దుర్మార్గాలను ప్రజలను మభ్యపెడుతూ మతచిచ్చు, ప్రభుత్వ రంగాన్ని, ప్రజాధనాన్ని కొల్లగొట్టే పనిలో స్వదేశీ విదేశీ కార్పోరేట్లు మునిగి తేలుతున్నారని దీనికి తోడు కార్మిక సంస్కరణ పేరుతో శ్రామిక ప్రజల హక్కులపై దాడి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు జి.సారయ్య, జి.సమ్మయ్య, సిహెచ్.శ్రీను, సిహెచ్.కుమార్, ఎండి.మహబూబ్, పరుశరాములు, ఉప్పలయ్య, అబ్బాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలతో కలిసి పుట్టినరోజు వేడుకలు



జనగామ టౌన్, మార్చి23 ప్రభాతవార్త :
తన జన్మదిన వేడుకలకు సార్ధకత ఉండాలనే ఉద్దేశంతో ఓ యువకుడు అనాథ పిల్లలతో కలిసి పుట్టిన రోజు వేడుకలను గురువారం నిర్వహించుకున్నాడు. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికిచెందిన సింగపురం అఖిల్ తన పుట్టిన రోజు వేడుకలను ప్రతియేడు వినూత్నంగా నిర్వహించుకోవడం తన ఆనవాయితీలో భాగంగా ఈసారి జరుపుకున్న పుట్టిన రోజు వేడుకలను జనగామ జిల్లాకేంద్రంలోని వర్దన్ అనాథ ఆశ్రమంలో పిల్లలతో కలిసి వారికి 50కిలోల బియ్యాన్ని అందించారు. అలాగే వారితో కలిసి కేక్‌కట్‌చేసి అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సుమంత్, ధనుష్, నవీన్, రవి, సాయిచరణ్, సందీప్, నవీన్, సౌమ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యస్నేహితులు



బచ్చన్నపేట, మార్చి23 ప్రభాతవార్త :
మరణించిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన బచ్చన్నపేట ప్రభుత్వ పాఠశాల మిలీనియం పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఇటీవల అనారోగ్యంతో మరణించిన సుబ్బురు వెంకటేశ్ కుటుంబ సభ్యులకు 1999-2000 ఎస్ఎస్‌సీ మిలీనియం బ్యాచ్ సహాయ నిధి నుంచి రూ.30వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ అధ్యక్షులు మదూరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, దేవరకొండ బలరాం, గొట్టె కరుణాకర్, 11వ వార్డుసభ్యులు కవ్వం కరుణాకర్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, పందిపెల్లిరాజిరెడ్డి పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జనగామ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలు, ఈదురుగాలులతో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చ జనగామ జిల్లా అధ్యక్షుడు సోమిడి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా వడగండ్ల వర్షం, ఈదురుగాలులకు పంటలునష్టపోయిన వరి, మొక్కజొన్నకు ఎకరానికి రూ.50వేల చొప్పున, చనిపోయిన కాడేద్దులకు, పాడిపశువులకు75వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు పెద్దోజు జగదీష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవతం చేయాలి

పాలకుర్తి, మార్చి23 ప్రభాతవార్త :



ఈకుబేరులో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని నేడు (శుక్రవారం) ట్రెజరీల ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 24న సాయంత్రం 4గంటలకు జిల్లా ట్రెజరీ ముందు నిరసన ప్రదర్శన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ధర్నాకు అన్నిసంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పౌష్టికాహారన్ని పిల్లలకు తప్పకుండా ఇవ్వాలి

జఫర్‌గడ్, మార్చి23 ప్రభాతవార్త :



ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పిల్లలకు క్రమం తప్పకుండా అందచేయాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి అన్నారు. జఫర్‌గడ్ మండలంలోని రఘునాథపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్లలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, ఎంపీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, హెచ్ఎం సదాశివరావు పాల్గొన్నారు. సదస్సులో వెంకటస్వామి మాట్లాడుతూ పిల్లలు క్రమం తప్పకుండా రాగులు, సజ్జలు, గోధుమలు, బొబ్బెర్లు, రరకందులు, శనగలు, పెసర్లు రకరకాల చిరుధాన్యాలు క్రమం తప్పకుండా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రమేష్, ఎన్.సర్వస్వతి, సుగుణ, ఎడ్లరాజమ్మ, పూలమ్మ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాలొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



జఫర్‌గడ్, మార్చి23 ప్రభాతవార్త :
స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్ నానమ్మ వెంకటమ్మ అనారోగ్యంతో మరణించడంతో మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పరామర్శించారు. ఈసందర్భంగా వెంకటమ్మ భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్, రైతుసమన్వయ సమితి మండల కోఆరినడనేటర్ శంకర్, సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ స్రవంతి మొగిలి, రజిత యాకయ్య, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ, అనుబంధ కమిటీల ఏర్పాటు

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త

మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో గురువాం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.

**-ఇబ్రహీంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎస్‌కే షఫీ**

ఇబ్రహీంపల్లి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షునిగా దబ్బెట రవి, అధ్యక్షునిగా ఎస్‌కే షఫీ, ఉపాధ్యక్షునిగా పెరుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా యండి రహీం ఖాన్, కార్యదర్శిగా మంతెన రాజేందర్, కోశాధికారిగా ఇరుకే అరవింద్, అధికార ప్రతినిధిగా సల్ల బాపురెడ్డిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

**-ఇబ్రహీంపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మంథెన సుధాకర్**



ఇబ్రహీంపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎస్సీ సెల్ గౌరవ అధ్యక్షునిగా మంథెన పున్నం, అధ్యక్షునిగా మంథెన సుధాకర్, ఉపాధ్యక్షునిగా కత్తొపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మంథెన నరేష్, కార్యదర్శిగా తాండ్ర సాజన్, కోశాధికారిగా మంథెన రాజేందర్, అధికార ప్రతినిధిగా మంథెన శ్రీను, ప్రచార కార్యదర్శిగా కొలుగూరి రాజు, సంయుక్త కార్యదర్శిగా మంథెన నవీన్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

**-ఇబ్రహీంపల్లి యూత్ అధ్యక్షునిగా మంథెన రాకేష్**

ఇబ్రహీంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా మంథెన రాకేష్, ఉపాధ్యక్షునిగా యండి మహమ్మద్ అబ్బు, ప్రధాన కార్యదర్శిగా మంథెన ఆకాష్, కార్యదర్శిగా భూపెల్లి రవి, కోశాధికారిగా యండి ఇర్షాద్, అధికార ప్రతినిధిగా దబ్బెట రఘుపతి, ప్రచార కార్యదర్శిగా సిద్ధం రాజు, సంయుక్త కార్యదర్శిగా మంథెన తరుణ్, ఉపాధ్యక్షులుగా ఎస్‌డి సాబీర్, గంధం రాజు, మైనార్టీ యూత్ అధ్యక్షునిగా ఖలీల్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈఎన్నికలల్లో వారితో పాటు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆంగోతు సుగుణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, జిల్లా కార్యదర్శి కొసరి భాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు దుర్గం రాజబాబు, చింతకాని గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, యండి చాంద్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా తిరుమల హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం వేడుకలు

టేకుమట్ల, మార్చి 23, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో గత సంవత్సరంలో మొదటి వార్సికోత్సవ వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఆస్పత్రి వైద్యులకు ఆసుపత్రి వైద్యులకు శాలువాలతో సన్మానం చేసి అభినందించారు. అనంతరం జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నాందుకు గాను అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా ఆస్పత్రి యాజమాన్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్ల రాజు, డాక్టర్ దండ భాస్కర్‌రెడ్డి స్థానిక ఎంపిటిసి ఆది సునిత రఘు, రాఘవపూర్, సర్పంచ్ నందికొండ శోభా రాణి, మహిపాల్‌రెడ్డి, ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ ఫణికాంత్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ బయెటెక్నాలజీ విభాగ పోస్ట్ డాక్టోరల్‌ఫెలో డాక్టర్ జె.ఫణికాంత్‌ను తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ వారు "యంగ్ సైంటిస్ట్ అవార్డు"కు ఎంపికచేశారు. డాక్టర్ ఫణికాంత్ ప్రస్తుతం బయోటెక్నాలజీ విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎవి.రావు పర్యవేక్షణలో తన పోస్ట్ డాక్టోరల్ వర్క్ చేస్తున్నార. డాక్టర్ జె.ఫణికాంత్‌ను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## సెస్‌ల సాకుతో..గ్రామ పంచాయతీ నిధుల స్వాహ..!

**-నిధుల లేమితో ములుగుతున్న పంచాయతీలు**

**-లైబ్రరీల సెస్ వసూళ్లపై సర్పంచ్‌ల మండిపాడు**

చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త

నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలకు లైబ్రరీ సెస్ వసూళ్లు భారంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలపై సవతి తల్లి ప్రేమ చూపుతూ గత ఎనిమిది నెలలుగా చేపట్టిన అభివృద్ధి బిల్లులు తీసుకోలేని దుస్థితిలో పంచాయతీల పాలన కొనసాగుతుందని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను చేపట్టినప్పటికీ సకాలంలో బిల్లులు అందడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తూ గైర్హాజరైన విషయం విధితమే. అయినను కూడా అధికారులలో ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో గ్రామ పంచాయతీలలో గ్రంధలయాలు లేకుండానే గ్రంథాలయాలకు సెస్ వసూలు చేయడం సరికాదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌లు తెలిపారు. చిట్యాల మండలకేంద్రంలోని గ్రంథాలయం శాశ్వత భవనం లేక గ్రామ పంచాయతీలోనే కొనసాగుతుందని, చల్లగరిగ గ్రామంలో గ్రంథాలయం కొనసాగుతందని తెలిపారు. రెండు గ్రామాలు మినహా మిగతా 23గ్రామాలలో ఎక్కడ గ్రంథాలయం ఊసే లేదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈఏడాది కాలం పాటు సెస్ చెల్లించాలని జిల్లా, మండల అధికారులు ఒత్తిళ్లు చేస్తూ ఇప్పటి వరకు రూ.2.29లక్షల సెస్ డీడీల రూపంలో వసూళ్లు చేసినట్లు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్ ఇఎంఐ, కరెంటు బిల్లు, పారిశుధ్య కార్మికుల గౌరవ వేతనాలు ఇతరత్రా పనులకు ప్రతి నెల బిల్లులు తడిసి మోపడౌతున్నాయని తెలిపారు. కొన్ని చిన్న గ్రామ పంచాయతీలలో నిర్వాహణ అధ్వాన్నంగా మారి సర్పంచ్‌లకు తలకు మించిన భారం అవుతుందని పేర్కొన్నారు. అయితే ఈసెస్ వ్యవహారం తమకు మరింత భారాన్ని కలిగిస్తుందని చెప్పారు. గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను బిల్లుల నుండి గ్రంథాలయ సెస్ 8శాతం కట్టాల్సిందేనని ఒత్తిళ్లు తీసుకు వస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయాల నిర్వాహణ లేకుండా తాము సెస్‌లు ఎందుకు చెల్లించాలో అర్థం కానీ వ్యవహారంగా మారిందని మండిపడుతున్నారు. ఈవిషయమై సంబంధిత మండల అధికారిని వివరణ కోరగా సెస్ చెల్లింపులు జిల్లా వ్యాప్తంగా అయలు అవుతున్నాయనీ, ఇంటి పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఎనిమిది శాతం నిధులను సెస్‌కు చెల్లించాల్సి ఉంటుందని వివరణ ఇచ్చారు.



## రాఘవరెడ్డిపేట మావురాల ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపు

టేకుమట్ల మార్చి 23, ప్రభాతవార్త



రాఘవరెడ్డిపేటలో మావురాల ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపు చేయడం జరిగిందని దేవాలయ కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్ అన్నారు. హుండీ మొత్తం ఆదాయం 62341 రూపాయలు, వెండీ నాగపడిగాలు ముక్కుపుడకకులు. బంగారి ముక్కుపుడుకలు. పుస్తలు అభరణం వచ్చినవి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి, తుమ్మేటి సురేందర్‌రెడ్డి పసరగొండ లక్ష్మణ్ కొంద్ర రమేష్, గొల్లపెల్లి వెంకటేశ్వర్లు బొద్దిరెడ్డి కొండల్‌రెడ్డి వంగ కుమారస్వామి సోమా రమేష్ వంగ విజేందర్ వంగ సాంబయ్య గొల్లపెల్లి సారయ్య, చదువు శ్రీనివాస్‌రెడ్డి, చిలక మల్లయ్య, రాయబారపు కుమార్ జిడి మహేందర్ గొల్లపెల్లి రవి, దేవాలయ పూజారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వర్క్ విభాగంలో సుభాష్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సోషల్ వర్క్ విభాగంలో రోజువారి అధ్యాపకునిగా పనిచేస్తున్న కె.సుభాష్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. సుభాష్ తన పీహెచ్‌డి సిద్ధాంత గ్రంథం "ది రోల్ ఆఫ్ ఇందిర కాంతిపథకం ఇందా డెవలప్మెంట్ ఆఫ్ క్వాలిటీ లైఫ్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబులిటీ ఏ కేస్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం విశ్రాంత ఆచార్యులు అన్నా ఆనంద్‌రాజ్ పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని పూర్తిచేశారు. డాక్టర్ డిగ్రీ సాధించిన సుభాష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, విభాగం ఆచార్యులు టి.రమేష్, శ్రీనివాస్, ఐలయ్య, స్వర్ణలత తదితరులు అభినందించారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, మార్చి23, ప్రభాతవార్త

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర 9వ మహాసభలు ఈనెల 25, 26, 27 తేదీలలో మూడు రోజుల పాటు మంచిర్యాలలో నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రగిరి శంకర్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఐఎఫ్‌టియు అనేక ఉద్యమాలు చేసి కార్మికుల హక్కులను కాపాడిందని, ప్రపంచీకరణ, ప్రవేటీకరణ, సరళీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి నిలబడిందని అన్నారు. 1995లోనే నూతన సంస్కరణలో భాగంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వ్యవస్థ రాబోతుందని ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పడిపోతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేటీకరణ విధానంను వేగవంతం చేస్తున్నారని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేసిందని అన్నారు. ఈ క్రమంలో ఈనెలలో మూడు రోజులు పాటు నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## కారుణ్య నియామక పత్రాల పంపిణీ

భూపాలపల్లి, మార్చి23, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో నూతనంగా చేరిన 13 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను గురువారం భూపాలపల్లి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అందజేశారు. సింగరేణి జీఎం కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా చేరిన ఉద్యోగులకు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటుజిఎం వెంకటయ్య, అధికారులు జోతి, అజ్మీర తుకారం, శివకేశవరావు, శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, ఎండి షరీఫ్, నాయకులు ఆగయ్య, రమేష్ పాల్గొన్నారు.



# యువత ఉద్యమస్ఫూర్తిని కలిగిఉండాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

నేటి యువత భగత్‌సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉద్యమస్ఫూర్తిని కలిగిఉండాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. గురువారం భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖుదేవ్‌లు ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను, సమాజంలోని అక్రమాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమించి బ్రిటిష్ కుతంత్రాలకు గురై ఉరితీయబడ్డారన్నారు.




వారి త్యాగాలు మరువలేనివని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల ప్రధానకార్యదర్శి విద్యాసాగర్, బాలాష్టి రమేష్, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కార్తిక్, చిందం శ్రీనివాస్, రఫీ, గునిగంటి శ్రీను, బాలచందర్, ప్రకాష్, శంకర్, ప్రకాశం, వీరభద్రస్వామి,రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...**

దేశస్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అతిచిన్న వయసులోనే గడగడలాడించిన వ్యక్తి భగత్‌సింగ్ అని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ అన్నారు. జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట నాయకులు సింహాద్రి, గుండ్ల రాకేష్, సాయి, హరికృష్ణ, సీతారాం, ఆకాష్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ పాఠశాలకు వంటగది ఉన్నా లేనట్టే

డోర్నకల్, మార్చి23, ప్రభాతవార్త



గతంలో ప్రభుత్వం లక్షలు వెచ్చించి ప్రతిపాఠశాలకు వంటగది నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వగా దానికి అనుగుణంగా ప్రతి పాఠశాలలో విద్యాశాఖ అధికారులు వంటగదుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇది ఇలా ఉండగా మండలంలోని చిలుకోడు గ్రామంలో ఉన్న మోడల్‌పాఠశాలలో గతెడాది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో వంటగది నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అయితే కొంతభాగం పనులు పూర్తికాగా దానికి సంబందించిన బిల్లులు సకాలంలో మంజూరుకాలేదనే కారణంతో కాంట్రాక్టర్ మద్యలోనే పనులను నిలిపివేయడంతో విద్యార్థులకు భోజన వంటకాలు అందని ద్రాక్షగా మిగిలిపోయింది. అధికారులు వచ్చే విద్యాసంవత్సరం కల్లా వంటగది నిర్మాణ పనులు పూర్తిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అభివృద్దే లక్ష్యంగా దశలవారిగా పనులు చేపడుతాం

డోర్నకల్, మార్చి23, ప్రభాతవార్త

ఈప్రాంత ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో గత ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్న వారి ఆశయాలకు అనుగుణంగా అన్నివార్డులలో అభివృద్ధి లక్ష్యంగా దశలవారిగా పనులు చేపడుతామని మున్సి పల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న తెలిపారు. గురువారం న్యూనెహ్రూస్ట్రీట్‌లో కల్వర్టు నిర్మాణ పనులతోపాటు ట్రంకుతండా వరకు బీటి,సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్లు అశోక్, రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కత్తెరసాల విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## కుష్టువ్యాధిని గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చు

మహబూబాబాద్, మార్చి23, ప్రభాతవార్త



కుష్టువ్యాదిని తొందరగా గుర్తిస్తే అంగవైకల్యం నుండి కాపాడుకోవచ్చని డాక్టర్ రవీందర్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మందుల ద్వారా కూడా వ్యాదిని నయంచేయవచ్చన్నారు. కోతకుట్టులేని ఆపరేషన్ మగవారి అందరికి చేయించవచ్చని ఈ ఆపరేషన్ సులువుగా ఉంటుందని ఎటువంటి సమస్యలు రావని వారిపని వారు చేసుకోవచ్చని ప్రజలందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బిందుశ్రీ, డాక్టర్ అంబరీష, డిప్యూటి డిఎంహెచ్‌వో రవీంద్రరావు, కేవి రాజు, వరుణాకర్‌రెడ్డి, వెంకన్న, ఎల్లయ్య, పురుషోత్తం, అరుణ్, నోడల్ పర్సన్స్, సూపర్‌వైజర్స్, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు హేయమైన చర్య

కురవి, మార్చి23, ప్రభాతవార్త

జిల్లాకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో గురువారం సిపిఎం మండల కార్యదర్శి మల్లేటి కోటయ్య, పోతిగంటి మల్లయ్య, మాలోతు కిషన్‌నాయక్‌లను పోలీసులు అరెస్టుచేశారు. రాష్ట్రంలో గుండాగిరి పాలన సాగుతుందని, ప్రశ్నించే వారిని అణగద్రొక్కాలని చూస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగినగుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సిఎం కేసీఆర్ రాక సందర్భంగా సీరోలు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ జెర్రిపోతుల రంగన్నగౌడ్, గునిగంటి వెంకన్నగౌడ్, దీరావత్ వీరన్ననాయక్‌లను అరెస్టుచేయగా వారు స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు.

## భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి23, ప్రభాతవార్త



నేటి సమాజంలో యువతరం భగత్‌సింగ్‌చూపిన ఉద్యమబాటలోనే పయనించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఫైండ్ల యాకయ్య అన్నారు. గురువారం కంబాలపల్లి గ్రామంలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ హిందుత్వం, అగ్రవర్ణాల, బ్రహ్మణీయ భావాజాలాన్ని మరోసారి ఆదిపత్యంలోకి తీసుకరానున్నారని పెర్కొన్నారు. యువకులంతా భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో చరణ్‌సిద్దు, ఉదయ్, సంతోష్, ప్రమీల, వెన్నెల, అకిల, ప్రేమలత పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం




కురవి, మార్చి23, ప్రభాతవార్త

స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ తనదైన శైలిలో వీరోచిత త్యాగం చేసి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మండలసమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్రీటిష్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల నుండి భారతావని విముక్తికోసం 23సంవత్సరాల వయసులో తెల్లదోరలను గడగడలాడించిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. భగత్‌సింగ్ త్యాగం నేటి యువతలో సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలనే కాంక్ష రగలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కరణం రాజన్న, సమ్మయ్య, వెంకన్న, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల నాయకుల అరెస్ట్



మరిపెడ, మార్చి23, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ పంటలను పరిశీలించనున్న నేపథ్యంలో గురువారం మరిపెడ మండలకేంద్రంలో ప్రజాసంఘాల నాయకులను, ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు. కేసీఆర్ నియంత పాలనను బంద్‌చేయాలని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో నాయకులు వీరబాబు, భూక్య కాంతమ్మ, జనార్ధన్, సుధాకర్, రాజయ్య, తాజుద్దిన్, కొండ వీరన్న, మల్లయ్య, ఎర్రబోయిన ఉప్పలయ్య, ఉమ, పుష్పలత ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రైతుసాగుచేసిన అన్ని పంటలకు పరిహారం ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి23, ప్రభాతవార్త




ఎండనకా, వాననకా రైతుసాగుచేసిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని మండల వైస్‌ఎంపిపి ఎల్ది మల్లయ్యగౌడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నాగభవానికి రైతులపక్షాన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పంటలు సాగుచేస్తే తీరా చేతికొచ్చేసమయంలోనే అకాలంగా సంభవించిన వడగాండ్ల వార్షాల తీవ్రతకు పంటనష్టం జరిగిందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన అన్నదాతలకు అకాల వర్షాల రూపంలో ఆపద సంభవించిందన్నారు. ప్రభుత్వం మొక్కజోన్న పంటకు మాత్రమే సర్వే చేయాలని అధికారులను ఆదేశించడం వలన వరి,మిరప,పసుపు ఇతర వాణిజ్య పంటలు సాగుచేసిన రైతన్నలు ఆందోళన చెందుతున్నారన్నారు. కౌలురైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## యువత భగత్‌సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



మహబూబాబాద్ రూరల్, మార్చి23, ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరు భగత్‌సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమనగల్ గ్రామంలో జిల్లాప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భగత్‌సింగ్ జీవిత విశేషాలను తెలుసుకోవడానికి జీవితచరిత్రను చదువాలని, అతిచిన్న వయసులోనే దేశవిముక్తి కోసం ప్రాణాలు అర్పించడమే కాకుండా అంతరాలు లేని సమాజాన్ని రూపొందించాలని ఆశించి నిరంతరం పోరాటాలు జరిపిన వ్యక్తి భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సత్యశంకర్, ఉపాధ్యాయులు డి.వెంకన్న, ఎస్.కవిత, తండ సదానందం, పి.జనార్ధన్, రమేష్, బాలాజీ, యుగేందర్, శ్రీనివాస్, రామాచారి, అరుణ, హైమ, ఎండి షమీమ్, ఎండి ఇస్మాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



మహబూబాబాద్/సీరోలు, మార్చి23, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాటయెధుడు భగత్‌సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు-సి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం, దేశప్రజల స్వేచ్ఛకోసం బ్రిటిష్‌వారిని గడగడలాడించి అతిచిన్నవయసులోనే ఉరికంబం ఎక్కారన్నారు. అలాంటి మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, అమితాబ్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నర్సింహులపేట, మార్చి 23, ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో అకాల వర్షానికి నేలమట్టమైన మొక్కజొన్న సాగు రైతులు పుప్పాల నర్సయ్య వ్యవసాయ క్షేత్రంను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ… తక్షణమే ప్రభుత్వం పంటనష్ట పరిహారాన్ని అంచనా వేసి, పంటనష్టపోయిన రైతులకు ఎకరం ఒక్కంటికి రూ.5లక్షలు చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, పెద్దనాగారం సర్పంచ్ బొబ్బ సామిరెడ్డి, గోపతండా ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్, నాయకులు మైదం మల్లయ్య, దస్రు నాయక్, వీరన్న, రామ్మూర్తి, వెంకన్న, ఉపేందర్, సాయిలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

**నర్సింహులపేట, మార్చి 23, ప్రభాతవార్త**



డోర్నకల్ నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని రూప్లాతండా శివారుకు చెందిన గుగులోతు ద్వాలీ (70) మృతి చెందటంతో మృతురాలు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు సురేష్, ఉప సర్పంచ్ నగేష్, నాయకులు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుంది

**తొర్రూరు రూరల్, మార్చి23, ప్రభాతవార్త**




రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని బీజేపీ నాయకులు అన్నారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పెద్దవంగర మండలంలో పర్యటన నేపథ్యంలో అర్ధరాత్రి ప్రతిపక్ష నాయకులను అరెస్ట్‌చేసి నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రజలు చరమగీతం పాడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటిమహేష్‌గౌడ్, రంగు రాములు, కౌన్సిలర్ శంకర్, రవిబాబు, పరుపాటి రాంమోహన్‌రెడ్డి, పులేందర్, కుమార్, సోమయ్య, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో నియంతృత పాలన సాగుతోంది: ఏపూరి సోమన్న

**తుంగతుర్తి, మార్చి 23, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత పాలనకొన సాగుతోందని ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతున్నారని వైఎస్సార్టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన షహిద్ భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి వీరమరణం పొందిన భగత్ సింగ్ రాజ్గురు, సుఖదేవ్‌ల పోరాట కథలు నేటి యువతరం తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో లిక్కర్ స్కాం, భూ మాఫియా, ఇసుక దందా, మైనింగ్ మాఫియా యధేచ్ఛంగా జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత టీఆర్ఎస్ నాయకులు ఇసుక దందాలో కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో స్థానికుడైన తనను ఆశీర్వదించి నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్టీపీ అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, ఎల్లయ్యగౌడ్, శంబయ్య, శ్రీనివాస్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**నర్సింహులపేట, మార్చి 23, ప్రభాతవార్త**



మండలంలోని రూప్లాతండ గ్రామపంచాయతీ శివారు ఎర్రచక్ర తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు జాటోటు శ్రీను కుమార్తె సమీరా వివాహ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు రవిచంద్ర, వైస్ చైర్మెన్ దేవేందర్ నాయక్, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షులు రవి కుమార్, ఉప సర్పంచ్ నగేష్, నాయకులు లక్ష్మన్, ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, మదు, విష్ణువర్ధన్, బిచ్చు నాయక్ తదితరుతలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో టిబిని అంతం చేయొచ్చు

**దంతాలపల్లి, మార్చి 23, ప్రభాతవార్త**



సమాజంలో ప్రతిఒక్కరు టిబి నిర్మూలన కోసం నడుంబిగించాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు చైతన్య, స్పందనలు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని క్షయవ్యాధి నివారణ కోసం అంబేద్కర్‌సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి టిబి నిర్మూలనపైఅవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే దగ్గర్లో ఉన్న ఆరోగ్యకేంద్రాన్ని సంద్రించి ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని, టిబివ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, ఆటోయూనియన్ ప్రతినిధులు, కార్మిక, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నార

# తొర్రూరు వార్త

## భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

**తొర్రూరు రూరల్,మార్చి23, ప్రభాతవార్త**

దేశంలో ఆంగ్లేయుల వలసదోపిడికి వ్యతిరేకంగా సాగిన గొప్ప జాతీయ ఉద్యమంలో విప్లవ వేగుచుక్క షహిద్ భగత్‌సింగ్ చూపిన బాటలోనే కొనసాగాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి భూక్య సంతోష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్‌లు అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని డివిజన్‌కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సందీప్, శేఖర్, చరణ్‌సిద్ధు, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి

**దంతాలపల్లి, మార్చి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పర్యటనల నేపథ్యంలో ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ.. అర్ధరాత్రి నాయకులను అరెస్ట్ చేయడం ఏంటని, అధికారపార్టీకి ఎందుకు ఇంత భయం అని ప్రశ్నించారు. రైతులను ఆదుకోకుంటే మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. అరెస్టయినవారిలో రంగు రాము, మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శలు

**నెల్లికుదురు, మార్చి 23, ప్రభాతవార్త**



మండలంలోని వివిద గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి,మహబూబ్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ మురళినాయక్‌తో కలిసి పరామర్శించి తోచిన వదంగా ఆర్థిక సహాయం చేశారు. మృతుల కుటుంబాల్లో నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన ఇస్మాయిల్, నైనాల గ్రామంలో తోట వీరయ్య, కాచికల్ గ్రామంలో గుగులోతు దేవేందర్,నాగారం గ్రామంలో గుండ్ల వెంకన్న, ఎర్రబెల్లిగూడెం గ్రామంలో పల్లె వెంకన్న మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ఉపాధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అశోక్‌గౌడ్, జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్, మండల నాయకులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, ఇట్టె దేవేందర్‌రెడ్డి, యాక సాయిలు, పల్లె యాకయ్య, శ్రీనివాస్, కిషన్‌రావు, రత్నపురం యాకయ్య, పెరుమాండ్ల మల్లేషం, ఎల్ఎచ్.పిఎస్ మండల అధ్యక్షులు వీరన్న నాయక్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బాస్కర్‌లతోపాటు పలువురు ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ : ఎమ్మెల్యే

**హోలియా, ప్రభాతవార్త, మార్చి 23:**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో గుర్రంపోడు మండలం, తానేధార్‌పల్లి గ్రామానికి చెందిన బొల్లు శేఖర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో ప్రమాదశాత్తు మృతి చెందడం వల్ల పార్టీ సభ్యత్వం ఉండడంతో 2 లక్షల విలువల గల బీఆర్ఎస్ పార్టీ ఇన్స్‌రెన్స్ చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నోము భగత్ అందజేశారు. ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# మచ్చర్లలో భగత్‌సింగ్ వర్ధంతి

గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల గ్రామంలో పిడిఎస్‌యు, పివైఎల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు భగత్‌సింగ్ 92వ వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్‌తో పాటు స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులైన రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు కూడా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జోగ రణధీర్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీ లేని పోరాటాలు చేసి ఉరి తాళ్లను గేలి చేసి ఉద్యమించిన వీరి చరిత్రను దేశం మరవబోదన్నారు. వీరు ముగ్గురు తమ నునూగు మీసాల వయసులోనే ఉద్యమ పోరాటాల నేపథ్యంలో ఉరి కంబాలను ఎక్కి జాతీయ ఉద్యమ విప్లవ వీరులుగా నిలిచారన్నారు. నేటి సమాజంలో భగత్‌సింగ్ వర్ధంతి, జయంతి వేడుకలను అనేక సంఘాలు, రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు మాత్రమే నిర్వహిస్తున్నారని విమర్శించారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను సిలబస్‌లలో చేర్చి విద్యార్థుల మమెదళ్లలో హిందూ మతోన్మాద భావజాలాన్ని చొప్పించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తిగా నేటి యువతరం మతతత్వ, కుల చాందస విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు దారం సాంబ రాజు, కొట్టెం సమ్మయ్య, పగిడి పాల రామనాథం, గజ్జి లింగన్న, అడ్డూరి వెంకన్న, కొట్టం జంపయ్య, ఈసం అశోక్, కాడబోయిన నరసయ్య, సైదులు, కల్తి స్వామి, బాదావత్ రమేష్ పాల్గొన్నారు.



# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త

గూడూరులో బాల్య వివాహం జరుగుతున్నట్లు ఫిర్యాదు అందుకున్న అధికారులు అక్కడికి వెళ్లి ఆ వివాహాన్ని అడ్డుకున్న సంఘటన గురువారం జరిగింది. దీంతో కళ్యాణ వేడుకకు అన్ని ఏర్పాట్లు చేసుకొని తాళి కట్టే సమయానికే అధికారులు ఆ పెళ్లికి అభ్యంతరం చెప్పి అడ్డుకోవడంతో ఇరువైపుల వారు ఒక్కసారిగా కంగు తిన్నారు. అర్థాంతరంగా పెళ్లి ఆగిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. పట్టణానికి చెందిన ఓ కుటుంబం తమ కూతురి వివాహాన్ని గురువారం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇరువైపుల వారి బంధువులు కూడా ఈ వేడుకకు హాజరు కాగా ఆఖరి సమయంలో అధికారులు అక్కడికి చేరుకొని పెళ్లి కూతురుకి ఇంకా వివాహ వయసు రాలేదని ఫిర్యాదు అందిందని చెప్పి వధువు వయసు నిర్ధారణకు సంబంధించిన సర్టిఫికెట్లు పరిశీలించారు. వీటి ద్వారా ఆ అమ్మాయి వయసు తక్కువగా ఉందని గుర్తించిన అధికారులు వెంటనే పెళ్లిని నిలిపివేసి పెళ్లి కూతురును మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిడబ్ల్యుసి ముందు హాజరు పరిచారు. గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్‌తో పాటు చైల్డ్‌లైన్ కౌన్సిలర్ అరుణ, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ వెంకన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతిలు ఈ సందర్భంగా వధువరులకు వారి కుటుంబ సభ్యులకు బాల్య వివాహం నేరమని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ బాల్యవివాహాలకు ఎవరు అవకాశం ఇవ్వవద్దని కోరారు.

## మృతుడి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగి సాయం



గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగెల్లి భిక్షపతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు స్థానిక విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు పరామర్శించి ఆర్థికసాయమందించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన భిక్షపతి మృతి వల్ల ఆ కుటంబానికి తీరని లోటు కలగడంతో విశ్రాంత ఉపాధ్యాయుడు తన వంతు సాయంగా గురువారం రూ.5వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసాడు. ఈ కార్యక్రమంలో నీలం ఎల్లయ్య, నాగెల్లి వెంకన్న, శ్రీనివాస్, సింగుడాల వీరస్వామి, ఒస రమేష్, సంజీవ, వినయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

మామునూర్ ప్రభాతవార్త మార్చి 23:

ఖిలావరంగల్ మండలం తిమ్మాపూర్(పెన్షన్‌పూర్) గ్రామానికి చెందిన జలగం రమేశ్ సతీమణి జలగం గుణవతి గురువారం ఉదయం పరమవదించగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వారి పార్థీవ దేహానికి పూలమాలలతో నివాళులు ఆర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, జలగం రంజిత్, రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యులు బన్న ప్రభాకర్, రాంరెడ్డి, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

గార్ల, మార్చి23 ప్రభాతవార్త:

నేటియువత, విదార్థులు భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయకార్యదర్శి భూక్య హరినాయక్, పిడిఎస్‌యు మండల ప్రధాన కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ సూచించారు. భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని టిజిఎస్ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి, పిడిఎస్‌యు ఆద్వర్యంలో మద్దివంచ గ్రామంలో ఆయన చిత్రపటానికి వేర్వేరు కార్యక్రమాల్లో వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు చిన్నతనం నుండియే భగత్‌సింగ్ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటు ప్రజలను చైతన్య పరిచి పోరాటాలు సాగించారన్నారు. అడుగుజాడల్లో నడవాలని, విద్యార్థి సమస్యలపై ఉద్యమాలలో చురుకైన పాత్రపోషించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిజిఎస్ మండల అద్యక్షులు మాళోత్ శాంతికుమార్, లకావత్ శ్రీను, గుగులోత్ రమేష్, వీరన్న, రాంబాబు, పిడిఎస్‌యు మండల నాయకులు పవన్, మహేష్, సాయి, అకాష్, చరణ్, తదితరులున్నారు.

## పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వాలి



గంగారం, మార్చి 23, ప్రభాతవార్త

వడగండ్ల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం అందజేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బూర్క వెంకటయ్య డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం న్యూడెమోక్రసీ, ఎఐకెఎంఎస్, పిఓడబ్ల్యు కార్యవర్గాల ఆధ్వర్యంలో గంగారం తహసిల్దార్‌కు మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు మక్కజొన్నకు ఎకరానికి రూ.50వేలు, వరికి రూ.40 వేలు, మిర్చికి రూ.లక్ష, ఇతర చిరుధాన్యాల పంటలకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని కోరారు. అధికారులు పూర్తి స్థాయిలో పంట నష్టంపై సర్వేలు నిర్వహించాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయిన వారికి, పశువులు మృతి చెందిన వారికి కూడా పరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వజ్జ సమ్మక్క, ఈసం జగ్గారావు, వజ్జ శ్రీను, పాపక్క, ఎదల్లపల్లి సుభద్ర, కాంతారావు, చింత నర్సయ్య, ఈసం రాజేష్, వజ్జ పగడయ్య పాల్గొన్నారు.

## అన్నపై తమ్ముడు కత్తితో దాడి

కేసముద్రం, మార్చి 23, ప్రభాతవార్త

ఇంట్లో జరిగిన గొడవల నేపథ్యంలో అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేసి గాయపరచిన సంఘటన మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. కోరుకొండపల్లి గ్రామానికి చెందిన గాదోగని నరేష్ తన తండ్రి బాబుతో గొడవ పడి అతనిపై చెయిచేసుకునే ప్రయత్నం చేయగా అన్న రమేష్ వారించి అడ్డుకోబోయాడు. దీంతో కోపో ద్రిక్తుడైన నరేష్ తన అన్నపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఆ తర్వాత నరేష్ అక్కడి నుండి పారిపోగా గాయపడిన రమేష్‌ను స్థానికుల సహాయంతో 108లో తొలుత మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విశమంగా ఉండడంతో అక్కడి నుండి వరంగల్‌కు తరలించారు. కాగా ఈ సంఘటనపై పోలీసులకు ఇంకా ఫిర్యాదు అందలేదని తెలిసింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని అయోధ్యాపురం శివారు వాయిలుబందం సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొకరు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గూడూరు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపిన ప్రకారం ఈ ప్రమాద సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బొల్లెపెల్లి శివారు ఎస్సీ కాలనీకి చెందిన హెచ్చు కిరణ్ (25) తన మిత్రుడు బత్తుల కిరణ్‌తో కలిసి బుధవారం ఇదే మండలంలోని పొనుగోడు గ్రామంలో ఉన్న తన నానమ్మ ఇంటికి వెళ్లాడు. అక్కడ జరిగిన ఓ విందులో పాల్గొని అదే రాత్రి ద్విచక్రవాహనంపై తమ గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. వేగంగా వెళుతున్న క్రమంలో మార్గమద్యంలోని వాయిలుబందం సమీపంలోని మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పక్కన బొందలో పడి పోవడంతో హెచ్చు కిరణ్ అక్కడికక్కడే మృతి చెందగా బత్తుల కిరణ్‌కు గాయాలయ్యాయని ఎస్ఐ తెలిపారు. గాయపడిన కిరణ్ ఎంజిఎంలో చికిత్స పొందుతున్నాడని, మృతి చెందిన హెచ్చు కిరణ్ తండ్రి సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు.

# దీక్షాదక్షతకు ప్రతీక రంజాన్ మాసం

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించే రంజాన్ మాసం ఆర ంభమైంది.నెలవంక బుధవారం కనిపించడంతో గురువారం నుంచి ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ప్రారంభించారు.ఖురాన్ నియమావళి ప్రకారం రంజాన్ నెల ప్రారంభం నుంచి ముగిసే వరకూ ప్రతి రోజు ముస్లింలు ఉపవాసదీక్ష పాటించాలి.ముస్లిం సోదరులకు పవిత్రమైనది ఈమాసం.దైనందిక జీవితాల్లో తెలిసో తెలియకో చేసిన పాపాలను కడికేసుకోవడమే కాకుండా పుణ్యాలు మూటకట్టుకునే అవకాశాన్ని అల్లాహ్ రంజాన్ రూపంలో తమకిచ్చారని ముస్లింల నమ్మకం.

**ఉపవాస దీక్ష వైశిష్ట్యం...**

ఉపవాసం నరకం నుంచి రక్షించే కవచం..ఉపవాస దీక్ష వల్ల సహనగుణం పెరుగుతుంది..మానవుని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుంది..ఆహారం తినకుండా కడుపు ఎండకట్టడం వల్ల ఆకలి విలువ తెలుస్తుందని.. ముస్లిం మతపెద్దలు చెపుతున్నారు.రంజాన్ ఉపవాసాల సందర్భంగా ఇచ్చే సహోరీ,ఇఫ్తార్ విందులు సమానత్వ భావనను,ఐక్యతను పెంచుతాయి.అలాగే ముస్లింలు తమ సంపాదనలో జకాత్ పేరిట దానం చేస్తారు.ఎవరు ఎంతమేర దానం చేయాలన్న అంశంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి.దీంతో పాటు ఫిత్రా పేరిట కొంత మొత్తాన్ని దానం ఇస్తారు.ఈసందర్భంగా మసీదుల్లో ఏతేకాఫ్ వ్రతాన్ని పాటిస్తారు.ప్రతిరోజూ ఐదు పూటలా చేసే నమాజుకు తోడుగా అదనంగా తరావీహ్ నమాజ్ చదవాలని ఇస్లాం నిర్దేశిస్తోంది.ఇలా చేయడం వల్ల మానవుడు చేసిన పాపాలను అల్లా క్షమిస్తాడని భావిస్తారు.అందుకే దైనందిక జీవితంలో ఎవరెంత బిజీగా ఉన్నా తరావీహ్ నమాజును రాత్రి వేళల్లో చదువుతారు.

**70రెట్ల పుణ్యఫలం...**

రంజాన్‌లో మనంచేసే ప్రతి పుణ్యకార్యక్రమానికి 70రెట్లు అధికంగా ప్రతిఫలం లభిస్తుందని మహ్మద్ ప్రవక్త చెప్పారట.మనం రూపాయి దానం చేస్తే రూ.70 దానం చేసినంత పుణ్యం లభిస్తుందట.అందుకే ఈనెలలో ప్రతి ముస్లిం తన స్థోమతకు అనుగుణంగా దానధర్మాలు చేస్తుంటారు.

**చెడు పనులకు దూరం...**

ఉపవాసి సమస్త చెడుపనుల నుంచి దూరంగా ఉండాలి.కళ్లతో చెడు చూడకూడదు..చెవులతో చెడు వినకూడదు..నోటితో చెడు మాట్లాడకూడదు..అబద్ధం ఇతరుల గురించి చాడీలు చెప్పకూడదు..కాళ్లు చేతులను చెడు పనులకు ఉపయోగించకూడదు..మనస్సులో చెడు ఆలోచనలు రానీయ కూడదు..వ్యాపారంలో మోసం చేయకూడదు..ఎదుడివాడి హక్కులను గౌరవించాలి..ఉపవాసం ఉండే వాళ్లు సీరియళ్లు,సినిమా పాటలు చూడటం చూస్తూ గడిపేయడం తప్పేనని ముస్లిం పెద్దలు చెపుతున్నారు.

**రంజాన్ నెలలో అల్లాహ్ ఇచ్చే వరాలు...**

రంజాన్ నెలలో అల్లాహ్ స్వర్గం ద్వారాలను తెరచి ఉంచుతాడు,నరకాన్ని మూసివేస్తాడు.అంతేకాక షైతాన్‌ను (మనిషితో తప్పులు చేయించి దైవం నుంచి దూరం చేసేందుకు యత్నించే దుష్టశక్తి) సంకెళ్లలో బంధించి సముద్రంలో పడేస్తాడని ముస్లిం మత గ్రంథాలు చెపుతున్నాయి.

**రోజా ప్రయోజనాలు...**

ఉవాసదీక్షను ఉర్దూలో రోజా అంటారు.రోజా ఉండే వ్యక్తి ప్రాత:కాలం కంటే ముందే ఆహారం తీసుకుంటారు.ఈ బోజనాన్నే సహోరా అంటారు . ఉపవాసం పాటించడం వల్ల ఆధ్యాతి ్మక, సామాజిక, వైద్య పరమైన లాభాలున్నాయని నిపుణులు చెపుతున్నారు. ఉపవాసం వల్ల సహనం,ఓర్పు పెరుగుతాయని, ఆకలి, దప్పులు ఎదుర్కొనే శక్తి లభిస్తుందని, శాంతి సంతృప్తులు అలవాటు పడి మానసిక ఆందోళనలు దూరమవుతాయంటున్నారు. రోజా పాటించడం వల్వ ముస్లింల సముదాయంలో క్రమశిక్షణ, ఐకమత్యం పెంపొందుతాయని నిపుణులు చెపుతున్నారు. వీటి వల్ల సమాజంలో స్పర్థలు దూరమై శాంతి,స్నేహం విరబూసి సామాజికంగా మేలు జరుగుతుందంటున్నారు. అంతేకాక ఉపవాసం పాటించడం వల్ల జీర్ణకోశ వ్యవస్థ పనితీరు గణనీయంగా మెరుగుపడుతుందని వైద్యులు చెపుత ఉన్నారు. అజీర్తి సమస్యలు దూరమవుతాయంటునానరు. శరీరంలోని అనేక వ్యర్థ పదార్థాలు దూరమై పరిశుభ్రమవుతుందని వైద్యులంటున్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఐటిడిఏ పీఓ



**ములుగు, మార్చి 23, ప్రభాతవార్త :**

ఏటూరునాగారం ఐటిడిఏ పీఓ అంకిత్ ములుగు ఏరియా ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది రిజిష్టర్‌ను పరిశీలించి, ఆసుపత్రిలో ఎంత మంది సె ్పషలిస్టు వైద్యులు పనిచేస్తున్నారు, వారి హాజరయ్యే విధి సమయాలు, ప్రధాన కార్యాలయం నిర్వహణ తదితర అంశాల పై ఆరా తీశారు. ములుగు వెలుగు యాప్‌లో గత 15 రోజుల ఆసుపత్రి సిబ్బంది హాజరును మరింత పరిశీలించారు. వారి ఎంట్రీ మరియు ఎగ్జిట్ సమయాలను పరిశీలించారు. అవుట్ పేషెంట్ స్పెషలిస్టు డాక్టర్ల గదులు, లేబరేటరీ, ఎక్స్ రే గది సిటి స్కాన్ గదిని తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న పరీక్షా పరికరాలు, పనితీరు మొదలైన వాటిపై అడిగి తెలుసుకున్నారు. సూపరింటెంట్ స్పెషలిస్టు వైద్యులతో సమావేశం నిర్వహించి వైద్యుల డ్యూటి టైమింగ్స్ ఓపీ అటెండ్, హెడ్ క్వార్టర్ ్స నిర్వహణపై జిల్లా హెడ్ క్వార్టర్స్, ఐటిడీఏలో కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయని, స్పెషలిస్ట్ డాక్టర్లు టైమింగ్ సరిగా నిర్వహించడం లేదన్నారు. ములుగు ఏరియా ఆసుపత్రి నేషనల్ క్వాలిటి అస్యూరెన్స్ సర్వే కి ఎంపికైందని పీఓ తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా. జగదీశ్వర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమచారం యు డైస్ ప్లస్‌లో నిక్షిప్తం చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని**

**సెక్టోరియల్ అధికారి అర్శం రాజు**

**ములుగు, మార్చి 23, ప్రభాతవార్త ;**



పాఠశాల సమగ్ర సమాచారం యు డైస్ ప్లస్‌లో నిక్షిప్తం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అన్నారు. విద్యకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని కేంద్రం క్రోడీకరించే క్రమంలో రూపొందించిన ప్రత్యేక పోర్టల్ యూ డైస్ ప్లస్‌లో ఖచ్చితమైన వివరాల నమోదుకు ఇప్పటికే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఇందులో పొందపరిచే సమాచారం నూరు శాతం వాస్తవానికి దగ్గరగా ఉండాలని, గతంలోని విధానాలకు మెరుగులు దిద్దనున్నారని, ఈ విషయంలో పాఠశాల ప్రధానోపాధ్యాడిదే పూర్తి భాధ్యతని డీఈఓ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాల వివరాలు, భౌతిక వనరులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య తదితర సమాచారాన్ని యూ డైస్ ద్వారా నమోదు చేసే వారమని, కేంద్ర ప్రభుత ్వం రాష్ట్రాల నుంచి ఈ సమాచారాన్ని సేకరించేదుకు యూ డైస్ ప్లస్ పోర్టల్‌ను రూపొందిందని అన్నారు. ఇందు కోసం రాష్ట్ర విద్యాశాఖ స్టూడెంట్ ఇన్ఫో పేరిట అన్ని జల్లాల పాఠశాలల వివరాలను నమోదు చేసి రాష్ట్రం, జిల్లా, మండలం, ఆవాసాల వారిగా యూ డైస్ ప్రత్యేక సంఖ్య కేటాయించే వారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ విధానాన్ని వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల విద్యాశాఖ అధికారులకు నాలుగు నెలల క్రితం విజయవాడలో శిక్షణ ఇచ్చారని అన్నారు. యూ డైస్ ప్లస్ ద్వారా ఆధార్ నెంబర్ తరహాలో ప్రతి పాఠశాలకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించనున్నారని తెలిపారు. సాధరణంగా విద్యా సంస్థల్లో చేరిన విద్యార్థుల సంఖ్య నిర్ధారణకు ప్రతి ఏటా సెప్టెంబర్ 30 ని యూడైస్డ్‌గా పరిగణిస్తారని అన్నారు. ఆ రోజు ఉన్న మిగతా వివరాలను నమోదు చేసి తర్వాత జరిగిన మార్పుల నమోదు కుదరకపోయేదని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, వృత్తిపరమైన విద్యార్హతలు, విద్యార్థులు, పాఠశాల గదుల మరమ్మత, కొత్త గుదుల నిర్మాణం తదితర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసే అవకాశం కల్పించనుంది. ప్రధానోపాధ్యాయులు అందించిన సమాచారాన్ని మదింపు చేసి తేడాలుంటే సరిచేసి వాస్తవ వివరాల నమోదుకు జిల్లా స్థాయిలో కార్యశాల నిర్వహించడం జరిగిందని ప్రతి సమచారానికి ప్రధానోపాధ్యాయుడినే పూర్తి బాధ్యుడిని చేసేలా నిబంధనలు రూపొందించారు. అంతేకాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు సేకరించిన వివరాలను ప్రతి పౌరుడు గమనించే వీలుందని, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యలో మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలించి స్వయం మదింపునకు అవకాశం కల్పించి మరింత కచ్చితమైన సమాచారాన్ని పొందుపరుస్తున్నారని డీఈఓ వివరించారు.



## మల్టీ పర్సప్ హెల్త్ వర్క్ర శిక్షణ

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి సంస్థ మడికొండ గురువారం రోజున మహిళా శిశు వికాస కేంద్రం, మడికొండలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధ్యక్షతన పి.జయశ్రీ జిల్లా అధికారిని ఆధ్వర్యంలో దీస్ దయాల్ ఉపాధ్యాయ కౌశల్ యోజన పథకం- సెక్యూరిటీ సూపర్వైజర్స్ డీడీయు- జీకేవై జాబ్ అపాయింట్మెంట్ లెటర్స్ పంపిణి మల్టీ పర్పస్ హెల్త్ వర్క్ నర్సింగ్ శిక్షణ ప్రారంభోత్సవ సందర్భంగా ఈ సమాఏశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ కౌశల్ యోజన పథకంలో భాగంగా సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మూడు నెలల కోర్సు శిక్షణను ముగించి అభ్యర్థులకు ఉద్యోగ అపాయింట్మెట్ లెటర్స్‌ను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్

## కంటివెలుగు శిబిరాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**జనగామ టౌన్, మార్చి23 ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు కంటివెలుగు శిబిరాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జనగామ పట్టనంలోని 16 వార్డులో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాలను కలెక్టర్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన కంటి వెలుగు సౌకర్యాన్ని అందరు వినియోగించుకోవాలని అన్నారు. కంటి వెలుగులలో ఇప్పటివరకు ఎన్ని వైద్యపరీక్షలు నిర్వహించింది ఎన్ని కళ్లద్దాలు పంపిణీ చేసింది వివరాలను రిజిష్టర్‌లో తనిఖీచేశారు. ఈసందర్భంగా వైద్యపరీక్షలకు హాజరయ్యే సిబ్బందితో మాట్లాడుతూ వైద్యపరీక్షల కోసం వచ్చేవారి కోసం క్యాంపులలో అన్ని ఏర్పాట్లు చేయాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేయాలని, అధిక సైటు ఉన్నవారికి తగిన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, డాక్టర్ దేవి, సంబంధిత శిబిరాల మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి పర్యటనలో....

# మంత్రులకు చేదు అనుభవం

**మా పంటలను ఎందుకు పరిశీలించలేదని**

**మంత్రి దయాకర్‌రావును నిలదీసిన రైతు**

**నెల్లికుదురు(పెద్దవంగర), మార్చి 23, ప్రభాతవార్త**

అకాల గాలివానలకు రైతులు సాగుచేసిన మొక్కజొన్న, వరి, ఇతర వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతినడంతో గురువారం పంటలను పరిశీలించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జిల్లాలోని పెద్దవంగర మండలంలోని రెడ్డికుంటతండా గ్రామంలో పర్యటిస్తున్న నేపథ్యంలో అక్కడే ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌లను స్థానిక రైతులు మా పంటలను ఎందుకు పరిశీలించలేదని నిలదీశారు. దీంతో అక్కడ ఉన్న అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. అలాగే అధికారపార్టీకి చెందిన నాయకుల పంటల వద్దకే ముఖ్యమంత్రిని తీసుకెళ్లడం ఎంటని మాప్రాంతంలో భారీస్థాయిలో పంటలు నష్టపోయాయని ఇక్కడకు తీసుకరాకుండా నిర్లక్ష్యం చూపుతున్నారని నిలదీశారు. దీంతో పోలీసులు



అప్రమత్తమై రైతులను అక్కడినుండి పంపించివేశారు. దీంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.